
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
18వ వసంతంలోకి
మంగళవారం 10 డిసెంబర్ 2024 పేజీలు 14







## చేనేత రంగాన్ని రక్షించేందుకు మెరుగైన

# పథకాలను తీసుకువస్తాం

### రాష్ట్ర చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః చేనేత రంగాన్ని రక్షించేందుకు నేతననల సంక్షేమానికి,అభివృద్ధికి మెరుగైన పథకాలు తీసుకువస్తామని రాష్ట్ర వ్యవసాయ,సహకార,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం అమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 6వ తేదినుంచి 9వ తేదివరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక చేనేత వస్త్ర ప్రదర్శన,అమ్మకం ఎక్స్పో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర ఎక్స్పోలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర,హస్త కళల స్టాళ్లను మంత్రి పరిశీలించారు. నవంబర్,2023 టెస్కోకు రావల్సిన బకాయిలు రూ.428కోట్ల 4లక్షల,47వేల 226రూపాయల చెక్కును కార్మికుల సబ్సిడి బకాయిలు, రూ.37,49,68,000లు,నూలు డిపో కార్పస్ ఫండ్ రూ.50కోట్ల చెక్కులను అందజేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ నేతన్నల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏన్నో ఒడిదొడుగులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతన్న బకాయిలు,సబ్సిడి మాదిరిగా మిగతా 2లో

## మల్కాజిగిరిలో ఘనంగా 'సోనియాగాంధీ' జన్మదిన వేడుకలు

### సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన 'మైనంపల్లి'

### తెలంగాణ తల్లి సోనియమ్మ : మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్యే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలం గాణ తల్లి సోనియమ్మ అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోని యమ్మ కు కాను కగా తెలంగాణ ప్రజలు గత ఏడాది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ఆ తల్లి రుణం తీర్చుకు న్నారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. సోమవారం మల్కాజి గిరి చౌరస్తాలో బీ బ్లాక్ అధ్య క్షుడు వెంక టేష్ యా దవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాం గ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన సంబరా లకు ఆయన ముఖ్య అతిథిగా మిగతా 2లో

## ప్రజావాణికి

# 118 దరఖాస్తులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జీహెచ్ఎంసి వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో హెడ్ ఆఫీస్ తో పాటు జి హెచ్ ఎం సి వ్యాప్తంగా మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 2 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. మిగతా 2లో

## పేదల సంక్షేమమే ధ్యేయంగా

# రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

- పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన పీఏసి చైర్మన్ గాంధీ , కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభ్రుత్వం కృాఎషి చేస్తుందని పీఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పెట్, చందానగర్ ,భారతి నగర్ డివిజన్లకు సంబంధించి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 59 మంది లబ్ధిదారులకు రూ. కోటి 59లక్షల 06వేల 844 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడు తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృాఎషిచేస్తుందన్నారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గంగాధర్, చాంద్ పాషా, ఓ. వెంకటేష్, రజినీకాంత్, తిరుపతి, జాకీర్,పవన్ గౌడ్, నరేందర్ బల్లా లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ ముగింపు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవ ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం చివరి రోజు సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, కమిషనర్ సాబేర్ అలి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ ప్రజాపాలన విజయోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు మొక్కలు పెంచడం, వాటి పరిరక్షణ, పర్యావరణం పట్ల అవగాహన, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వంటి అంశాలను తెలియజేశారు. భవిష్యత్ లో ఉన్నత చదువులను, ఉన్నత స్థాయిలకు ఎదిగి తెలంగాణ ఖ్యాతి పెంపొందించాలని సూచించారు. అనంతరం పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, అదే విధంగా ఆయా విభాగాలలో ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ కార్మికులకు అవార్డు లను మేయర్ చేతుల మీదుగా కమిషనర్, ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ నుండి భవ్యాస్ ఆనందం వరకు విద్యార్థులతో కలిసి 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంవీవీ రామకృష్ణ, హెడ్ మాస్టర్ రఘునాథ్, ఉపాధ్యాయులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సోనియాగాంధీ వల్లే ఈ రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాం : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : సోనియాగాంధీ వల్లే ఈ రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నామని, దేశం కోసం కుటుంబసభ్యుల ప్రాణాలను పణంగా పెట్టిన కుటుంబం గాంధీలదని కె.యం.ప్రతాప్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్, కుత్బుల్లాపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జన్మదిన కేకును కట్ చేసి, పేద ప్రజలకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం మొట్టమొదటగా సోనియా గాంధీ పునాది వేశారన్నారు. సోనియా గాంధీ చొరవతో ఆమె దేశంలో ఉన్నటువంటి మిత్రపక్షాలని ఏకం చేసి, అందర్నీ ఒప్పించి ఏకాభిప్రాయంతోని తెలంగాణ ప్రజల యొక్క ఆశలకు, ఆకాంక్షలకు, త్యాగాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అది కేవలం సోనియా గాంధీ చలువ వల్లేనన్నారు. ఆంధ్ర ప్రాంతంలో పార్టీ నష్టపోతుందని తెలిసి కూడా వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలకు సముచిత న్యాయం జరగాలని, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఇచ్చారన్నారు. అన్ని మతాల, కులాల ప్రాంతాల ప్రజలందరి యొక్క ఆకాంక్షలను కూడగట్టుకుని తీసుకుపోయే పార్టీ, అది భారతదేశంలో కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి గాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి, అతి పెద్ద పాత్ర సోనియా గాంధీదే అన్నారు. ఏ ఆశ ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో, కాంగ్రెస్ కార్యకర్తలు, మనమందరము కూడా ఏకతాటిగా నిలిచి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పేదప్రజలకు ఇప్పించాలన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున కరిగే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల నాయకత్వంలో పార్టీని బలోపేతనం చేసే దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మేకల ఎల్లయ్య, మైనార్టీ నాయకులు జలీల్ ఖాన్, వాజిద్,గౌస్, పాషా, దాస్, గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, నక్క ప్రకాష్, మాద రమేష్, రామేశ్వర్ రెడ్డి, ఊరడి మల్లికార్జున్, శాతూ రు మహేష్ పోతరాజు రాజేంద్రకుమార్, రాజ్ ఠాకూర్, నార్ల కంటి విష్ణు, పోతురాజు మహేందర్ కుమార్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు సు జాత, పద్మ, లక్ష్మి,భాగ్య తదితరులు పాల్గొన్నారు

# చేనేత రంగాన్ని రక్షించేందుకు మెరుగైన పథకాలను తీసుకువస్తాం

**మొదటి పేజీ తరువాయి :**నేతన్నలకుకూడ నేతన్న భీమాను అందిస్తుమన్నారు. ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ పేరున పద్మశాలిలకోసం విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేశామని, ప్రభుత్వ ఉత్తర్ నెం.1ద్వారా ప్రభుత్వ శాఖలు,కార్పొరేషన్లు, సొసైటీలు,ప్రభుత్వ సంస్థలకు కావల్సిన వస్త్రాలను టెస్కోద్వారా కొనాలని ప్రభుత్వం ఆదేశించిందనిదీనిద్వారా రాష్ట్రంలో చేనేత పవర్ లూమ్ పరిశ్రమల అభివృద్ధితోపాటు నేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించబడుతుం దన్నారు.నూలు డిపోను నడపడానికి రూ.50కోట్లు కార్పస్ ఫండ్కింద మంజూరు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు మెరుగైన పథకాలను తీసుకువస్తోందన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్,గజం ఆంజయ్యలను,చింతకింది మల్లేశం,సంత్ కబీర్దాస్ అవార్డు గ్రహీత,సిల్వర్ ఫిలిగ్రీ కళాకారులను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ హ్యాండిక్రాఫ్ట్స్ హస్తకళల అభివృద్ధి




కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, చేనేత ,జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్,హడ్కో మాజీ చైర్మన్ మురళి, చేనేత ,జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశం, జాయింట్ డైరెక్టర్లు ఎన్. వేంకటేశ్వర్లు, ఇందుమతిదేవి, ఒ.ఎస్.డి. బాషా, జి.ఎం. ఆశోక్రావు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో ఘనంగా 'సోనియాగాంధీ' జన్మదిన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి :**హజరై ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల కు, నాయకులకు, కార్యకర్తలకు ఆయన తినిపించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ' చిత్రపటానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి ఉంటారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన అందిస్తూ, విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసు కున్నారని ఈ శుభ సందర్భంగా ఆయనకు హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చెప్పింది చేసే చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారెంటీ పథకాలను దశల వారీ గా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి, విజయవంతంగా కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఆయన, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకు లు బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనా రాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్, ఉమేష్ సింగ్, సానాది శంకర్,పిట్టలనాగరాజు, సయ్యద్ మబ్బు, ఫరీద్, ఫారూఖ్, రోజా రమణి, షేక్ జాన్ బీ, ప్రభ,శారద, సిరిగిరి రాజు, కుమార్, రాంచందర్, చెన్నారెడ్డి, శ్రీరా మ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమ య్య, కుట్టి శీను,ఆశ, నోరిసత్యమూర్తి,బ్రమయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# అనాధ బాలికకు జన్మదిన వేడుకలు

## తల్లితండ్రి లేని లోటుతో పిల్లలు బాధపడకూడద్దన్నదే మా ప్రయత్నం - సంఘ సేవకులు కళ్యెం శ్రీనివాస్ రెడ్డి



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ఆనాధాశ్రయాలలో తమ జీవనం గడుపుతున్న ఆనాధ పిల్లలకు తమ తల్లితండ్రులు లేరన్న ఆలోచనల్లోంచి బయటికి తీసుకురావాల్లన్నదే మా అభిమతం అని స్పష్టం చేశారు సంఘ సేవకులు, తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ అధ్యక్ష్యులు కళ్యెం శ్రీనివాస్ రెడ్డి. బీఎస్ కాలనీలో గల జీవోదయ చిల్డ్రన్స్ హోమ్లో ఉంటున్న అక్షర అను బాలికది నేడు పుట్టిన రోజు అన్న సమాచారం అందుకున్న శ్రీనివాస్ రెడ్డి తన సొంత ఖర్చులతో అక్షరకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు హోంలో ఉన్న పిల్లలందరి సమక్షంలో అక్షర చేత కేక్ కట్ చేయించి బాలకలకు తినిపంచడంతో పాటు వారితో శ్రీనివాస్ కొంత సమయం గడిపి ఉత్సాహాపరిచారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు, సెలబ్రిటీలు కొంత మంది ఈ మధ్య కాలంలో తమ జన్మదినమును హోల్డేజ్ హోమ్, అనాధాశ్రయాలలో జరుపుకోవడం చూస్తున్నాము. తల్లితండ్రులు ఉంటే మా పుట్టిన రోజు కుడా ఇలా వేడుకలు జరుపుకుండే వాళ్ళం అంటు కొంత మంది పిల్లలు నిట్టుర్చే సందర్భాలు నా దృష్టికి వచ్చాయి. ఈ ఆలోచనల నుండి చిన్నారులను బయటికి తీసుకరావాలన్న తలంపుతో ఈ అనాద పిల్లల జన్మదినం వేడుకలకు శ్రీకారం చుట్టాము. జీవోదయ చిల్డ్రన్స్ హోంలో ఉన్న 36 మంది చిన్నారులకు తమ జన్మదినం తేదీలలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ హోమ్ డైరెక్టర్ శ్రీమతి గూడపాటి నిర్మల, స్థానికులు యం. రాజశేఖర్, అశ్విని కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 118 దరఖాస్తులు



**మొదటి పేజీ తరువాయి :**జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 52 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ఎఫ్.ఏ సెక్షన్ 12, ట్యాక్స్ సెక్షన్ 8, ఇంజనీరింగ్ 3, వెటర్నరీ సెక్షన్, శానిటేషన్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ 2 చొప్పున, స్పోర్ట్స్ సెక్షన్ కు ఒకటి చొప్పున విన్నపాలు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 66 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 36, ఎల్బీనగర్ జోన్ లో 10, సికింద్రాబాద్ జోన్ లో 8, శేరిలింగంపల్లి జోన్ లో 2, ఖైరతాబాద్ జోన్ లో 4, చార్మినార్ జోన్ లో 6 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, సత్యనారాయణ, రఘు ప్రసాద్, సుభద్ర దేవి, సిసిపి శ్రీనివాస్ అడిషనల్ సిసిపి గంగాధర్, వాటర్ వర్క్స్ జి ఏం సాయి రమణ, హౌసింగ్ యస్ ఈ పీ వీ రమణ రాజేశ్వర్ రావు ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడా చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

# కలాం కల సాకారం చేసేందుకే డిఎస్ఆర్ఎస్ఎల్వి -2027 రాకెట్ ప్రయోగం ..




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశ భవిష్యత్తు గురించి విజన్ 2047 అంటూ ఎంతో ఉన్నతమైన కలలు కన్న అబ్దుల్ కలాం, కలను సాకారం చేసేందుకే విద్యార్థులతో కలిసి డిఎస్ఆర్ఎస్ఎల్వి-2027 పేరుతో రాకెట్ ను తయారు చేస్తున్నామని సిస్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇషాంత్ దుబే వెల్లడించారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి విష్ణు మాట్లాడుతూ .. మన దేశాన్ని ప్రపంచంలోనే ఒక గొప్ప మేధా సంపత్తు కలిగిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సినిమ్మి ఫౌండేషన్ మరియు అంతరిక్ష్ ఇండియా ఫౌండేషన్ లో సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా దాదాపు లక్షా ఎనభై వేల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో తయారవుతున్న ఈ రాకెట్ ను ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద డిఎస్ ఆర్ఎస్ఎల్వి- 2027 పేరుతో ప్రయోగించబోతున్నామని తెలిపారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తయారవుతున్న ఈ రాకెట్ ను 2027లో కలాం జయంతి రోజు అయిన అక్టోబర్ 18న అంతరిక్షంలోకి పంపుతున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి, ఆసక్తి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి, వారికి ట్రైనింగ్ ఇచ్చి, వారందరినీ ఈ రాకెట్ ప్రయోగంలో భాగస్వాములను చేయబోతున్నామన్నారు. దాదాపు కోటీ యాభైలక్షల వ్యయంతో, మూడు సంవత్సరాలు శ్రమించి ఈ రాకెట్ తో ఒక అద్భుతాన్ని సృష్టించబోతున్నారని అన్నారు. ఒక మంచి లక్ష్యంతో రూపుదిద్దుకుంటున్న ప్రయోగానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు సహకరించి, రాకెట్ ప్రయోగంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ మిషన్ ఆఫీసర్ గ్రీష్మ, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పూజిత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మిత, చీఫ్ స్టేట్ ఆఫీసర్ అక్షయ్, చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ సుజన తదితరులు పాల్గొన్నారు

# నేరేడ్ మెట్ మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా సింగం మధుసూదన్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా కోల నాగేష్ పటేల్**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సంఘం అధ్యక్షుడిగా సింగం మధుసూదన్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా,కోల నాగేష్ పటేల్, కోశాధికారిగా,సింగం వెంకటేష్ పటేల్ ఎన్నికైనారు. సంఘం గౌరవ అధ్యక్షులు సింగం సత్తయ్య పటేల్,సింగం నరసింహ పటేల్, తోట నగేష్ పటేల్, సింగం రవీందర్ పటేల్, సమక్షం లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనం తరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సింగం మధుసూదన్ పటేల్, ప్రధాన కార్యదర్శి కోల నాగేష్ పటేల్ మాట్లాడుతూ..సంఘం అభ్యు న్నతికి తమ శాయశక్తుల కృషి చేస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరిని కలుపుకుని పోతూ సమస్యలను పరిష్కరిస్తా మని తెలిపారు.ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షులు అప్పల శ్రీనివాస్ పటేల్, తోట అంజయ్య పటేల్, సింగన్న బాలరాజు పటేల్, కోల విజేందర్ పటేల్,సింగం కనకరాజు పటేల్,అప్పల మల్లేష్ పటేల్,సింగం ప్రభాకర్ పటేల్,సింగం గణేష్ పటేల్,చుక్క ప్రభాకర్ పటేల్,సింగం రాజు పటేల్,తోటరాములు పటేల్, మురళి పటేల్, సింగంశ్రీనివాస్ పటేల్,శ్రీ పాల్ పటేల్,సిద్దయ్య పటేల్,రమేష్ పటేల్,సింగం కిరణ్ పటేల్, సింగం శ్రీకాంత్ పటేల్,నీలకంఠ పటేల్, శ్రావణ్ పటేల్,కరుణాకర్ పటేల్, అప్పల మహేందర్ పటేల్,సింగం పాండు పటేల్, సింగం బాబు రావు పటేల్, సింగం కనకయ్య పటేల్, సింగం వేణు పటేల్,తోట శ్రీనివాస్ పటేల్,సాయికృష్ణ పటేల్, సురేష్ పటేల్,ఆకుల హరిబాబు పటేల్, స్వామి పటేల్,ప్రకాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమిం : చాలి డాక్టర్ చిక్కా దేవదాసు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :చిక్కా దేవదాసును ఏ డి చత్రపతి సన్మానించారు.పద్మశాలి కార్పొరేషన్ పాలకవర్గాన్నిపూర్తిస్థాయిలో నియమించి రూపాయలు 2500 కోట్లు కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని కోరారు చేనేత మరియు జౌళీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి చిక్కా దేవదాసు అతిథిగా పాల్గొన్నారు గత ప్రభుత్వం చేయలేని చేనేత 30 కోట్ల రుణం మాఫీ తో పాటు 290 కోట్ల బకాయి ఈ ప్రభుత్వం విడుదల చేసిందని చిక్కా దేవదాసు అన్నారఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలను స్థాపించి కళాశాలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేనేతల పై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించు కున్నారని అన్నారుచేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా టెస్కో కి పాలక వర్గాన్ని నియమించ కుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నాయి సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని కోరారు.త్రిఫ్టండ్ పథకాన్ని యధా విధంగా తిరిగి కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో చేనేతకు పూర్వ వైభవం సంతరించు కుంటుందని ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో చిక్కా దేవదాసు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫీస్ ఏడి చత్రపతి చేనేత నాయకులు పద్మశ్రీ గజం అంజయ్య చెరుకు స్వామి కర్నాటి ధనుంజయ కత్తుల సుదర్శన్ రావు చేనేత అధికారులు చేనేత కార్మికులు పాల్గొన్నారు డాక్టర్ చిక్కా దేవదాసును ఏ డి చత్రపతి చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సత్యవేణికి 'మైనంపల్లి' అభినందనలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన మల్కాజిగిరి ప్రశాంత్ నగర్ కాలనీ చెందిన ఉమామహేశ్వర రావు కుమార్తె సత్యవేణిని సోమవారం మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హన్మంత రావు అభినందించారు. పుట్టుకతో వికలాంగు రాలైన సత్యవేణిని పూలబోకే, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సత్య వేణి పుట్టుకతో దివ్యాంగురాలు అని, పాక్షిక కంటి చూపు ఉండటంతో చిన్నప్పటి నుంచి పాఠశాలలకు వెళ్లి చదువుకోలేదన్నారు. సహాయకులతో ఏడవ తరగతి, పదో తరగతి, డిగ్రీ పరీక్షలు రాసి ఉత్తీర్ణురాలైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ ఫోర్ పరీక్షలో విజయం సాధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మౌలాలి ఈఎస్ఐ డిస్పెన్సరీ విభాగంలో ఓ ఉద్యోగానికి ఎంపిక కావడం సంతోషకరమని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆమెను అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే సుమారు 50 వేల మందికి ఉద్యోగాలు కల్పిం చిందన్నారు. ఇక ముందు ఇంకా ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. దివ్యాంగురాలైన సత్యవేణి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మహిళా అభ్యర్థులకు స్ఫూర్తి దాయకమైనదని శుభాభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోరి.సత్య మూర్తి,బాబు, సత్యనారాయణ,సంపత్, వేముల శ్రీనివాస్, బ్రహ్మయ్య, రాము,రోజా రమణి సచిన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా చేనేతకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం

**తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**




సోమాజిగూడ /మేజర్ న్యూస్ :తెలంగాణా చేనేతకారులకు పొదుపు, భీమాతో పాటు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ ను చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. సోమవారం శ్రీనగరాకాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె ప్రారంభించారు. సిల్క్ ఎగ్జిబిషన్లో చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలో నాణ్యమైన పట్టు, కాటన్ వస్త్రాలు లభిస్తాయని, దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ లను ప్రశంశించారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని, దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు. 80స్టాల్స్ ఏర్పాటుచేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ కుమర్ తెలిపారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి, పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, నారాయణ్ పేట్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన. అరుదైన చీరలను స్టాల్స్ ఏర్పాటుచేశామని, ఈనెల 15వరకూ ఈ ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ వీవర్స్ సర్వీ స్ సెంటర్ హెడ్, డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, హ్యాపీ శ్రీదేవి, ఎద్యూ ఎంటర్ ప్రినర్ వై. శైలజా పాల్గొన్నారు.

# కళారూపాలు



సచివాలయం వద్ద తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారులు మొబైల్ వెహికల్(శకటం)పై వివిధ కళారూపాలను ప్రదర్శించి సమ్మోహనపరిచారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## 17 న కవితా రచనలో మెలకువల శిక్షణ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు కవిత్వ రచనలో మెలకువలు బోధించే సంకల్పంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రముఖ కవులు ఈ శిబిరంలో పాల్గొని ఔత్సాహికులకు కవితా రచనకు సంబంధించిన అన్ని అంశాలు వివరిస్తారని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శిబిరంలో పాల్గొనేందుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వెంటనే 9603727234 వాట్సాప్ నెంబర్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

IN THE COURT OF HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
0.S.N0. 261 OF 2023
BETWEEN:
RAMESH KUMAR YADAV And another ... PLAINTIFFS
AND
THE TAHSILDAR, Saroornagar Mandal And another ..DEFENDANTS
To
D-2 All Concerned
The Plaintiff filed the above suit for Declaration and to declare the Plaintiffs as absolute owners and possessors of (1) Plot No.8, admeasuring 400 sq.yds or 334.44 sq.mts in Sy.No.60, situated at Karmanghat Village, Saroorangar Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.7, South: Plot No.9, East: 30 Feet Wide Road, West: Neighbours Existing Plots and (2) Plot No.93, admeasuring 250 sq.yds or 209.03 sqmts in Sy.No.398, situated at Thorrur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded on North: Neighbours Land, South: 30 Feet Wide Road, East: Plot No.94 and West: 25 Feet Wide Road. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.12.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- J.S.RAMA KRISHNA, Advocate, SBH Colony, Saidabad, Hyderabad.

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## • హయత్‌నగర్ సర్కిల్ సిపియం మహాసభలో జిల్లా కార్యదర్శి భాస్కర్
## • సిపియం హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శిగా కీసరి నర్సిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారత కమ్యూనిష్టు పార్టీ మార్కిస్టు హయత్‌నగర్ సర్కిల్ మహాసభ జడ్జెస్ కాలనీలోని శివాజీ పార్క్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. మహాసభకు ముఖ్య అతిధిలుగా సిపియం జిల్లా కార్యదర్శి కడిగల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య లు హాజరై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను, కష్టజీవులను విడదీసి కొల్లగొడుతుందన్నారు. బిజెపి మతతత్వ విధానాలను విడనాడి పెరుగతున్న డీజిల్, పెట్రోల్ ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా మహాసభలో ప్రతినిధులు తీర్మానం చేశారు. ప్రజలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలని తీర్మాణించారు. సర్కిల్ మహాసభలో 9 మందితో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కీసర నర్సిరెడ్డి, కమిటి సభ్యులుగా సిహెచ్. కృష్ణయ్య, సిహెచ్. మల్లేశం, బూరెల్లి భాస్కర్, తిరుమల సంధ్య, కొత్త గణేష్‌గౌడ్, దోనూరు కృష్ణారెడ్డి, జక్కడి అనిల్‌రెడ్డి, భీమనపల్లి కనకయ్య లు ఎన్నికయ్యారు.

## రాజస్థానీ మార్వాడీ సమాజరత్న పురస్కారాలకు గవర్నర్‌ను, ఆహ్వానించిన రాజస్థాని జాగృతి సమితి

హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాజస్థానీ జాగృఎతి సమితి ఆధ్వర్యంలో జనవరి–2025లో నిర్వహించనున్న 'రాజస్థానీ మర్వాడీ సమాజ్ రతన్' పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సమితి ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. రాజస్థానీ జాగృఎతి సమితి చైర్మన్ శ్రీనివాస్ సోమాని నేతృఎత్వంలో ప్రతినిధులు మహేష్ అగర్వాల్, ప్రేమ్చంద్ మునోత్, సంజయ్తొ, రమేష్ మోదానీ, మనీష్ సోమానీలు ఈ సందర్భంగా గవర్నర్ కు శాలువా, రాజస్థానీ తలపాగా, ముత్యాల తీగతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం శ్రీనివాస్ సోమాని మాట్లాడుతూ రాజస్థానీ జాగృఎతి సమితి ఇప్పటి వరకు చేపట్టిన ప్రజా సంక్షేమ, సమాజ అభివృఎద్ధి కార్యక్రమాలను గవర్న ర్ కు వివరించినట్లు తెలిపారు. గత 50 ఏళ్లుగా రాజస్థానీ సమాజానికి సేవలందిస్తున్న ప్రముఖులకు రాజస్థానీ మర్వాడీ సమాజ రత్న, పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు.



పురస్కారాల ప్రధానం అనంతరం నగరంలోని ప్రముఖ హిందీ కవుల కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# ముగిసిన సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభలు

## సిపిఎం నూతన జిల్లా కార్యదర్శిగా పి. సత్యం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : సిపిఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభలు సోమవారం ముగిసిన సందర్భంగా సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి పి. సత్యం, ప్రగతి నగర్ సుందరయ్య భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రగతి నగర్ అంబీర్ చెరువు కాలుష్య నివారణకై చర్యలు తీసుకోవాలని, జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల 10 కిలోమీటర్ల పరిధిలో జనావాసాల్లో మురికి కాలుష్యం, దుర్గంధం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని డంపింగ్ యార్డ్ ను నగరం నలుమూలలకు నాలుగు యార్డులుగా ఏర్పాటు చేసి విభజించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కుటుంబానికి 20వేల లీటర్లు నెలకు ఉచితంగా ఇస్తున్నారని ఆ పథకం శివారు మున్సిపల్ ప్రాంతాలన్నింటికీ అమలు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని తీర్మానించడమైనదన్నారు. అంతేకాకుండా ఆశ వర్కర్స్ పై జిల్లా అధికారులు వేధింపులు ఎక్కువయ్యాయని, ఆశ వర్కర్లపై వేధింపులు ఆపకపోతే సిపిఎం పార్టీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతుందని హెచ్చరించారు. కార్మికులను ఐక్యపరిచి పోరాటాలతోనే తిప్పికొడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె .చంద్రశేఖర్, జి శ్రీనివాసులు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పారిశ్రామికంగా విస్తరించి ఉన్నదని వేలమంది కార్మికులు పరిశ్రమల్లో పనిచేస్తున్నారన్నారు. వారికి కనీస వేతనాలు, ఈఎస్ఐ పిఎఫ్ లు అమలు చేయట్లేదని, ప్రభుత్వం కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు. వలస కార్మికుల చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలు, కనీస వేతనాల మండలి సూచించిన 18 వేల రూపాయలు అమలు చేయకుండా, ప్రస్తుతం ఉన్న వేతనాలనే కనీస వేతనాలుగా జీవో ఇచ్చిందని ఎద్దేవా చేశారు. వెంటనే కనీస వేతన మండలిని ఏర్పాటు చేసి కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఉత్పత్తిలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేనిపక్షంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి బి. వెంకట్రామయ్య మాట్లాడుతూ నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో మాదిరిగానే కుటుంబానికి 20వేల లీటర్లు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతి నగర్ అంబీర్ చెరువు దగ్గర నుండి జేఎన్టీయూ వరకు రోడ్డు విస్తరణ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ట్రాఫిక్ సమస్యను నివారించి ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు, మాదకద్రవ్యాల మాఫియాను సమూలంగా నియంత్రించి భవిష్యత్ తరాల యువత విద్యార్థుల జీవితాలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. మహాసభలో నూతన కార్యదర్శి వర్గంగా కే. రవి, జె.చంద్రశేఖర్, అశోక్, వినోద, రాజశేఖర్, జి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. నూతన కమిటీగా ఆర్ సంతోష్, బి. వెంకటరామయ్య, ఆర్.వప్రసాద్, కీలుకానీ లక్ష్మణ్, ఎంపీ నరేష్, ఏం శంకర్, లింగస్వామి, ఎన్ సబిత, జే వెంకన్న, జీ లక్ష్మణ్, ఎన్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం బాచుపల్లి మండల నాయకులు ఎం చంద్రశేఖర్, బాల వెంకటేశ్వర్లు, మల్లయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి

దుందిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృఎషి చేయాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,126 డివిజన్ జగద్గిరిగుట్ట యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన వేణు గౌడ్ సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి వేణు గౌడ్ ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అరుణ్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## తరుణి వారు నిర్వహించిన ఎత్నిక్ ఫ్యాషన్ షో



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఈ ఫ్యాషన్ వాక్ ఆర్యన్ ఏజె మోడల్స్ తో తరుణి యొక్క అత్యుత్తమ సేకరణలను ప్రదర్శించింది, భారతీయ ఎత్నిక్ వేర్ యొక్క గొప్ప మరియు శక్తివంతమైన ప్రపంచంలోని దృఎశ్య ప్రయాణంలో అతిథులను తీసుకువెళ్లింది. బహుళ రౌండ్ లను కలిగి ఉన్న ఈ ప్రదర్శన, సంక్లిష్టమైన లెహంగా, చీరలు, అనార్కలీ మరియు ఆధునిక సొబగుల తో వారసత్వాన్ని అప్రయత్నంగా మిళితం చేసే పండుగ బృఎందాలతో సహా బ్రాండ్ యొక్క నైపుణ్యాన్ని హైలైట్ చేసింది. సంప్రదాయం మరియు ఆధునికత యొక్క వేడుక తరుణి యొక్క ఫ్యాషన్ షో భారతీయ మహిళలకు నివాళులర్పించింది, సాంప్రదాయ పద్ధతుల యొక్క ప్రామాణికతను సమకాలీన ఛాయాచిత్రాలతో సజావుగా మిళితం చేసింది. ప్రతి వస్త్రం ఒక ప్రత్యేకమైన కథను చెప్పింది, మన సాంస్కృఎతిక వారసత్వం యొక్క గాంభీర్యంతో పాతుకుపోయినప్పుడు ఆధునిక మహిళ యొక్క అందం మరియు విశ్వాసాన్ని బయటకు తీసుకురావడానికి రూపొందించబడింది. సంపన్నమైన పెళ్లి దుస్తుల నుండి శుద్ధి చేసిన పండుగ సేకరణల వరకు, ప్రదర్శనలో ప్రతి సందర్భంలోనూ విభిన్న శైలులు ఉన్నాయి, సంప్రదాయ ఫ్యాషన్ ప్రేమికులను ఆకర్షిస్తాయి,మరవురాని జ్ఞాపకాలు సృఎష్టిస్తోంది అని తరుణి మార్కెటింగ్ మేనేజర్ ఊర్వశి కింగ్రని తెలిపారు. ఈ షోకేస్ కేవలం ఫ్యాషన్ ఈవెంట్ మాత్రమే కాకుండా, తరుణిని వారి ఆకర్షణ మరియు ఖచ్చితమైన కళాత్మకతను అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది. ప్రతి సేకరణతో, బ్రాండ్ ప్రత్యేక సందర్భాలు మరియు రోజువారీ గాంభీర్యం రెండింటినీ జరుపుకుంటూ జీవితకాలం పాటు నిలిచిపోయే క్షణాలను రూపొందించడంలో మహిళలకు సహాయపడే డిజైన్లను అందిస్తుంది.

## జవహర్‌నగర్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మధిన వేడుకలను కాప్ర మడలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో వైభవంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యం లో సోమవారం బాలాజీనగ ర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద వేడుక లను నిర్వహించారు. మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, కార్పోరేటర్లు గొడు గు వేణు, బింగి లావణ్యసతీష్‌గౌడ్‌లతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేశారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు గుండ్రాతి కృష్ణగౌడ్, సోమ నర్సింగారావు, లక్ష్మన్, గౌస్, రాజుయాదవ్, శ్రీనివాస్, సాయి కృష్ణ, భాస్కర్, కార్యకర్తలులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపట ప్రతిష్ఠాపన



హయత్ నగర్, మేజర్ న్యూస్: రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్లో తెలంగాణ తల్లి చిత్రపట ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, హయత్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బిక్సపతి గౌడ్, ఇతర న్యాయవాదులు హాజరయ్యారు.

# పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలి : కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పరిసరాల పరిశుభ్రతకు అధికారులు తీసుకుంటున్న చర్యలతో పాటుగా ఈ విషయంలో ప్రజలు తమ వంతు సహకారం అందచేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. సోమవారం ఆమె, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రు నగర్ లో పర్యటిం చారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఏఎం హెచ్ ఓ మంజుల, రైల్వే అధికారులు మల్లికా ర్జున్ లతో కలిసి రైల్వే ట్రాక్ ఇరువైపుల పేరు కున్న చెత్తాచెదారం, చెట్ల కొమ్ములను తొల గింప చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత కొంతకాలంగా ఇందిరా నెహ్రు నగర్ లోని రైల్వే ట్రాక్ కు ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయి, పరిసరాలు అప రిశుభ్రంగా మారుతున్నాయని తెలిపారు. దీని వల్ల పరిసర ప్రాంతాలలో నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. స్థానికులు ఈ సమస్యపై ఫిర్యాదు చేయడంతో తాను, రైల్వే సిబ్బందితో కలిసి వచ్చి, జేసీబీ సహాయంతో రైల్వే ట్రాక్ ఇరువైపుల ఉన్న చెత్త చెదారంతో పాటు చెట్లకొమ్మలను తొలగించడం జరిగిం దని కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మ బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్, పారిశుద్ధ్య జవాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# 6 వ ఆసరా నేషనల్ సమ్మిట్ -2024 ను విజయవంతం చేయండి

**అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ సభ్యుల వినతి**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వినియోగదారుల చైతన్యం కోసం ఏర్పాటైన సంస్థ అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసరా ) అని వ్యవస్థాపక అధ్యక్షులు, అడ్వకేట్ హాబీబ్ సుల్తాన్ అలీ తెలిపారు. ఈ సంస్థ 6వ ఆసరా నేషనల్ సమ్మిట్ – 2024 ను ఈనెల 15న బెంగళూరులో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేషనల్ సమ్మిట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది, బిజెపి నేత ఎన్. రామచంద్రరావు హాజరై సంస్థ సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల కోసం ఉద్యమంలా పనిచేస్తూ, ఆరు రాష్ట్రాలలో ప్రజల మనుషులను గెలుచుకున్న సంస్థగా తెలిపారు. ప్రజలు ఏ చిన్న వస్తువు కొనుగోలు చేసిన రిసిప్ట్ తీసుకోవాలని కోరారు. దీని ద్వారా సేవలో నాణ్యత లేకుంటే కన్స్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వినియోగదారుల హక్కుల కోసం పోరాడుతున్న సంస్థ ప్రతినిధులను అభినందించారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు సుల్తాన్ అలీ మాట్లాడుతూ.. సంస్థ మొదటి సమ్మిట్ ను విజయవాడలో నిర్వహించినట్లు తెలిపారు. ఆరవ సమ్మిట్ కు వివిధ రాష్ట్రాల నుంచి న్యాయవాదులు, బాధితులు, న్యాయ కోవిదులు, ప్రజలు పాల్గొంటున్నట్లు తెలిపారు. వివిధ



కన్స్యూమర్ ఫోరమ్స్, అసోసియేషన్ లు ఈ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ సమ్మిట్ లో సైబర్ నేరాలు – రక్షణ విధానాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ సంస్థ ద్వారా 275 కేసులు పరిష్కరించినట్లు, వెయ్యి మంది వాలంటీర్లు తమ సంస్థలో ఉన్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక మంత్రి కే హెచ్ మునియప్ప, కలెక్టర్ విజయ జ్యోత్స్న, విభిన్న రంగాల ప్రముఖులు , న్యాయ కోవిదులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ అధ్యక్షులు వెంకటేష్ గుప్తా, సీనియర్ న్యాయవాదులు శివకుమార్, హరికుమార్, ఉపాధ్యక్షులు కీర్తి ,పి.ఆర్.ఓ ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు సుమన్ ,కైలాస్ ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలలో నాగార్జున స్కూల్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగార్జున విద్యా సంస్థలకు చెందిన ఆర్ శాన్వి మరియు ఎల్ ప్రణవ్ మలేషియాలోని కౌలాలంపూర్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించి రెండు స్వర్ణ పతకాలు, ఒక కాంశ్య పతకం సాధించి సత్తా చాటారు. 9వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ – " కె. ఎల్ మేయర్స్ కప్ – 2024" పోటీలలో రమావత్ శాన్వి నాయక్ 8–9 ఇయర్స్ కు చెందిన రెండు విభాగాల్లో ఒక స్వర్ణ పతకం, ఒక కాంశ్య పతకం సాధించింది. 12–13 ఇయర్స్ విభాగం లో ప్రణవ్ స్వర్ణ పతకం సాధించాడు. హస్తినాపురం డివిజన్ పరిధి సెంట్రల్ కాలనీలోని నాగార్జున మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి శాన్వి మరియు ఎల్ ప్రణవ్ లకు పుష్ప గుచ్ఛాలు బహుకరించి అభినందించారు.ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థ లో చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. విశాలమైన ఆట స్థలాలతో పాటు అన్ని క్రీడలకు ప్రత్యేక కోచ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆసక్తి, నైపుణ్యాలు గుర్తించి వారిని ఆయా క్రీడలలో ప్రోత్సహిస్తున్నట్లు విఠల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ ఛైర్ పర్సన్ జి. రజని విఠల్ రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ రావు, కరాటే డు అకాడమీ కోచ్ లు రాజా నాయక్, ఈశ్వర్ నాయక్, కిషోర్ పాల్గొన్నారు.

# నాచారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



నాచారం, మేజర్న్యూస్ : నాచారంలోని వైజయంతి సినిమా థియేటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు టపాసులు కాల్చి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర లెబర్ సెల్ వైస్ ఛైర్మెన్ వి.ఎస్.ప్రకాశ్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తుంగ తిరుపతి, జి.కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల అశ్వత్థామరెడ్డి, మామిడాల రాజీరెడ్డి, హెచ్ఆర్ మోహన్, శ్రీనివాస్రెడ్డి, సంతోష్రెడ్డి, రఘు, రాజు, భద్రయ్య, ప్రేమ్ కుమార్ గౌడ్, కృష్ణ యాదవ్, టోని ప్రాన్సిస్, సత్యం గౌడ్, అబ్రహం, క్రాంతి కుమార్, ప్రవీణ్, రమేష్గౌడ్, మహేందర్, బాలరాజ్గౌడ్, ఉమ, భారతమ్మ, విజయ, రాంరెడ్డి, కొత్త వెంకటేశ్గౌడ్, అజీమ్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చిలకలగూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం చిలకలగూడా పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్యాము, వెంకట, ఆంజనేయులు, బాబు, బాబా, బొట్టు రాజు, కేబుల్ శ్రీను, సతీష్ కుమార్, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం రాజు , అందె శ్రీరామ్మూర్తి, టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ లు హాజరై కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ సోనియా గాంధీ త్యాగశీలి, దిరవనీత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి అని అన్నారు. ఆమె నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామారావు, నళినికాంత్, రాజేష్ గౌడ్, పి అర్ నాయుడు, సాయి, మణికంఠ, వెంకటేశ్వర్లు, జీవన్, రైన్ ట్రీ పార్క్ కృష్ణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సోనియా తెలంగాణ రాష్ట్ర ప్రదాత : డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి




అల్లాపూర్, మేజర్ న్యూస్ :60 ఏళ్ల ఆకాంక్షను .. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆశలకు%ొ% ప్రాణం పోసిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారము శ్రీమతి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వెంగళరావు నగర్ డివిజన్ %ూ.+% కాలనీ వద్ద ఉన్న శ్రీ సాయి సదన్ మానసిక వికలాంగుల కేంద్రం లో డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మానసిక వికలాంగులతో కలసి వారి హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేసి వారికి కేక్ తో పాటు బిస్కట్స్, మిఠాయిలు పంచి పెట్టారు.మీరు నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా సేవ లో ఆనందం గా వుండాలని ఆకాంశిస్తున్నామన్నారు.కార్యక్రమములో సాయి సేవా సదన్ ఆర్గనైజర్స్ ప్రిన్సిపాల్ స్వప్న,అర్గనైజర్స్ పద్మ, స్వరూప,కళ్యాణి, నాగరాజు, నాళం రాజు గుప్తా,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత భారతం మన గమ్యం

## వైయస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అవినీతి అనేది ఒక వ్యక్తి లేదా ఒకరి లాభం కోసం అక్రమ ప్రయోజనాలను పొందేందుకు లేదా అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అధికారంలో ఉన్న వ్యక్తి లేదా సంస్థచే నిర్వహించబడే ఒక రకమైన నిజాయితీ లేక నేరపూరిత నేరం అని అవినీతిని సమాధి చేద్దాము అనే కార్య క్రమముగా నివహించిన కార్యక్రమమని వై యెస్ ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై యెస్ ఆర్ మూర్తి అన్నారు. అవినీతి మన భారత దేశాన్ని ముక్కలు ముక్కలు గా విడగొట్టి నేదో ఏంటో కుంచించుకు పోయినదని అని భారతీయుల ఖనిజాలు, ఐశ్వర్యము కొల్లకోట్టుకు పోయారని , నేడైనా మేల్కొని మన భారత సౌర్యభామాన్ని నిలబెట్టుకుని , ప్రపంచ దేశాలలో ఉన్నత మైన దేశముగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమములో రచయితలు సంగీతజ్ఞులు అదే అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కవులు సుమీత్ర, కోవెల, తుమ్మ జనార్ధన రేవతి, ఉదయ లక్ష్మి, అన్నపూర్ణ, రాజు, అనంత రామకృష్ణ శర్మ, ప్రసాద్, రామకృష్ణ తుమ్మ జనార్ధన్, సుబ్బలక్ష్మి, మంజుల,సుభద్ర దేవి, తదితరులు వారి కవితలు, పాటలు వినిపించారు. కవులను, సంగీతగ్నులను వారి కవిత పటిమకు సన్మానించారు. సంస్త కార్యాలయములో జరిగిన అవినీతిని సమాధి చేద్దాము కార్యక్రమానికి పలువురు వక్తలు కవులు, సంగీతగనులు సభ్యులు పాల్గొని కార్యక్రాన్ని విజయవంతం చేసారు ఈ సందర్భముగా నర్తకిమణులు పూజిత, సహస్ర, క్రుష చక్కని కూచిపూడి నృత్యాలతో సభికుల హర్శద్వానులు పొందారు. నర్తకిమనులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమములో శ్రీమతి వై కామేశ్వరి, శ్రావ్య మృదుల, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్ పాకెట్ల పంపిణీ
- తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు తెలంగాణ రుణపడి ఉంటుంది
- హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పిలుపు మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు పండ్లు, బ్రెడ్ పాకెట్‌లు పంపిణీ చేశారు. హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, పాశం అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్‌లు మాట్లాడుతూ సోనియాగాంధీ దేశ ప్రజలకు ఎంతో సేవ చేశార న్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్‌టిసి బస్ ఉచిత ప్రయాణం, రైతులకు రుణమాఫి పకడ్బందిగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 200 వందల యూనిట్ కరెంట్ బిల్లు పూర్తిగా మాఫి చేయడం జరిగిందని, 5 వందల రూపాయలకు గ్యాస్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్షలను నిజం చేసి నాలుగు కోట్ల ప్రజలకు ఆశలకు ప్రాణం పోసిన అమ్మ సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి అధికారం అందజేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల రూపాయల వరకు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన పట్ల ప్రజల్లో విశ్వాసం నెలకొన్నదని, ప్రజలకు న్యాయం జరిగిందని నాలపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్, కొలన్ సుధాక ర్‌గౌడ్, చర్ల రమేష్, ఎర్రబెల్లి ప్రగతి, భుజంగరెడ్డి, పద్మరెడ్డి, మధు, బొంగు వెంకటేష్‌గౌడ్, జాల వెంకట్‌రెడ్డి, సురేంద్ర, వినేష్‌రెడ్డి, ప్రశాంత్, సుధీర్, రత్న, లావణ్య, గోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా చిత్ర పటానికి పాలాభిషేకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పది సంవత్సరాల ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ప్రజల కలలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా, అలాగే తెలంగాణకు జన్మనిచ్చిన తల్లి సోనియా గాంధీ గారి పుట్టినరోజు పురస్కరించుకొని సోమాజిగూడ డివిజన్లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ గారికి, రాజీవ్ గాంధీ కి, అలాగే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంను సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికేల నరేష్ నేతృ్వత్వం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ట్రాన్స్జెండర్ విభాగం అధ్యక్షురాలు సూర్య చందర్ , విష్ణు , ఇబ్రహీం , సోమాజిగూడ యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు , సుభాష్ , దినేష్ , మనోహర్ , దీపక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సోనియా గాంధీ గారు తెలంగాణకు ఇచ్చిన గొప్ప బహుమతిని ఎప్పటికీ మర్చిపోలేం. తెలంగాణ రాష్ట్రం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడిన తీరును యువత గుర్తుంచుకోవాలి అని పేర్కొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి అంబేద్కర్ వర్సిటీ భూ సమస్య, నిరసనను విరమించమని కోరిన వీసీ

## సమస్య పరిష్కారానికి మీతో కలిసి పనిచేస్తా : ప్రొ. ఘంటా చక్రపాణి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భూమి లో కొంత భాగాన్ని వేరే యూనివర్సిటీకి కేటాయిస్తూ, ఇచ్చిన లేఖను ఉపసంహరించు కునేలా ప్రభుత్వం దృ్వష్టికి తీసుకెల్లి ప్రయత్నం చేస్తామాని జేఏసీకి హామీ ఇచ్చారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ పదిఎకరాల స్థలం జవహర్ లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి (జె.ఎన్.ఏ.ఎఫ్.ఏ.యూ) కేటాయించాలనే ప్రభుత్వ లేఖ న వెంటనే ఉపసంహరించుకోవాలని జేఏసీ సభ్యులు ఉద్యోగులు, విద్యార్థులు గత 81 రోజులుగా పరిపాలన భవనం ముందు బైఠాయించి, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. ధర్నా జరుగుతున్న ప్రాంతానికి నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, విశ్వవిద్యాలయ ఇంచార్జ్ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి ప్రత్యక్షంగా హాజరై నిరసనలో పాల్గొన్నా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. సమస్య పరిష్కారానికి అందరం కలిసి పని చేద్దామని తన మీద నమ్మకంతో కొంత కాలం నిరసన కార్యక్రమాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. అనంతరం జేఏసీ అత్యవసరంగా సమావేశమై సమగ్రం గా చర్చించారు, అనతరం జేఏసీ ఛైర్పర్సన్ ప్రొ. పల్లవీ కాబడే, జేఏసి కన్వీనర్ ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ డా. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, వీసీ హామీ మేరకు నిరసన కార్యక్రమాలను కొంతకాలం పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జేఏసి నేతలు



డా. రంబింద్రనాథ్ సోలమన్, డా. వై. వెంకటేశ్వర్లు, కాంతం ప్రేమ కుమార్, డా. యాకేశ్ దైద, ప్రొ. చంద్రకళ, ఎన్.సి. వేణుగోపాల్, డా. నారాయణ రావు, రుశేందమ్రణి, రజనీకాంత్, పాండు, షబ్బీర్, డా. కిషోర్, డా. రాఘువేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాపడి పూజ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ కార్పొరేటర్ పావని పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ లోని సబర్మతి నగర్ బస్తి లో శ్రీ రవీందర్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ వైభవంగా జరిగింది. మహపడి పూజలో బిజేపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్ డి.కుమార్, వెంకటేష్ గురు స్వామి, భారత్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పూజా విధానం పుస్తకాన్ని ఆవిష్క రించిన, బిఆర్ ఎస్, రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : సులభంగా అయ్యప్ప స్వామి పూజా విధానాన్ని తెలిపే పుస్తకాన్ని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దూసరి శ్రీనివాస్ గౌడ్ ప్రచురించి పుస్తకాలను అంబర్ పేట లోని గురువాయుర్ అ య్యప్ప స్వామి సన్నిధానం లో స్వాములకు మంగళవారం అందజేశారు. అయ్యప్ప మండపాలు సన్నిధానాల తో మాల దీక్ష తీసుకున్న గురు స్వామి దూసరి వెంకటేష్ గౌడ్ 18 వ పడిపూజ కార్యక్రమంలో పూజా పుస్తకాలను పంపిణీ చేశారు ఈ పుస్తకంలో అయ్యప్ప పూజా, గణపతి సుబ్రహ్మణ్య స్వామి శరణు ఘోషలు వివరాలు పొందుపర్చారు. కార్యక్రమంలో సీనియర్ గురు స్వాములు సతీష్ ముదిరాజ్, సుధా గాని లక్ష్మణ్ గౌడ్, తిరుపతి గుప్తా, రాజు వెంకటేష్, కనకయ్య కుమారస్వామి, అశోక్ సాయి, మురుగన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లికార్జున భక్త సమాజం వారిచే అన్నదాన కార్యక్రమం - ఉచిత వైద్య శిబిరం

- విశేషంగా హాజరైన భక్తులు -కాలనీల వాసులు
- ఆధ్యాత్మిక చింతనతో ఆయురారోగ్యాలు - మానసిక సంతృప్తి
- శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శ్రీమల్లి కార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో సాహెబ్‌నగర్‌లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీల వాసులు, భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్విహించారు. ఈ శిబిరంలో కాలనీల వాసులు, భక్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నీలాద్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం జితేందర్‌రెడ్డి సహాయ సహకారాలతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బి.పి, షుగర్ పరీక్షలతో పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్తరి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం, వాకింగ్ చేయాలని ఈ సందర్భంగా వైద్య శిబిరంలో వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ఆయురారోగ్యాలు అందుతాయని, శాంతి సహనం చేకూరుతుందన్నారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో స్వాములకు సన్నిధానం ఏర్పాటు చేయడంతో పాటు



నిత్య అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా అన్నదానం కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు.

## ప్రజావాణిలో వాటర్ వర్క్స్, కరెంట్, ఆరోగ్య సేవలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించాలి

### కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వాటర్ వర్క్స్, కరెంట్, ఆరోగ్య సేవలకు సంబంధిత ఫిర్యాదులను స్వీకరించా లని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమ వారం మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు అధ్యక్షతన తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని, వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. బాల సరస్వతి నగర్ లో రోడ్డు కబ్జాకు సంబంధించి స్థాని కులు, తనకు అందచేసిన ఫిర్యాదును ఆయన అధికారులకు సమర్పించారు. పెన్షన్స్, ఉచిత గ్యాస్ తదితర పథకాలకు దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా ఉచితం అమలు కాని వారికీ వెంటనే సంక్షేమ ఫలాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ముఖ్యంగా ప్రజావాణిలో వాటర్ వర్క్స్, కరెం ట్, ఆరోగ్య సేవలకు సంబంధించిన ఫిర్యాదు లు తీసుకోవడంతో పాటుగా, ఆయా విభాగా ల అధికారులు ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆయన కోరారు. వివిధ విభాగాల అధికా రుల మధ్య సమన్వయం లేక గ్రీన్ వేస్ట్ ఎత్తివేత, డ్రైనేజీ సమస్య, విరిగిన కరెంట్ పోల్స్ లాంటి అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయ ని తెలిపారు. సర్కిల్ ఆఫీస్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం మధ్య సమన్వయం లేక డూప్లికేట్ ఆస్తి పన్ను సమస్యలు సైతం పరి ష్కారం కావడం లేదని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యల పరిష్కా రానికి తగు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కార్పొరేటర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సీతారాంమూర్తి, సుమతి, రవి, నందుయాదవ్, జిహెచ్ ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి హై స్కూల్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ యూసుఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్ అమరావతి హై స్కూల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యం లో సనత్ నగర్ టీమ్ చే నిర్వహించిన శిబిరం లో జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్స్, అమీర్ పేట మెడి స్టార్ హాస్పిటల్స్, టోలిచౌకి నుంచి డెర్మాక్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్, భారత్ నగర్ నుంచి ఐకానిక్ ఐ కేర్, మోతీనగర్ శ్రీ సాయి నిర్మల డెంటల్ క్లినిక్ నుంచి వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం కు ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ జిల్లా 320డి రీజినల్ చైర్ పర్సన్ వి.తిరుపతి రెడ్డి, డా.ప్రఫుల్లా రెడ్డి, లయన్ సభ్యులు అమానుల్లా ఖాన్, లయన్ నిరంజన్ , లయన్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ జన్మదినం తెలంగాణకు పండుగ దినం...

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. విటల్వాడీలోని మేల్కోటి పార్క్ వద్ద స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ లు కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసుల సమక్షంలో కేక్ కట్ చేసి సోనీ అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోనియా గాంధీ నీ తెలంగాణ దేవతగా అభివర్ణించారు. తెలంగాణ ప్రజలు సోనియమ్మకు రుణపడి ఉండాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థుల బలిదానాలకు చలించి, ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. అధికారవాంచలేని నిస్వార్థ సేవకురాలు సోనియమ్మ అని కొనియాడారు. అనంతరం రామన్ గౌడ్ మాట్లాడుతూ.. సోనీయమ్మ కలలను నిజం చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణలో ప్రజాపాలనను సాగిస్తున్నాడని అన్నారు. ఆరు గ్యారెంటీల ప్రకటనతో ప్రజల హృదయాలను గెలిచి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నేతగా కొనియాడారు. ఉచిత



బస్సు ప్రయాణంతో మహిళలకు పెద్ద పీట వేసి దేశానికి రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సోనియమ్మ జన్మదినం తెలంగాణకు పండగ దినంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కి, ఉమామహేశ్వర్, హుస్సేన్, మహేష్ కుమార్, సందీప్, దివ్యజస్వాల్ ,శారద, ప్రియా రాజ్, సంజీవరెడ్డి ,పూర్ణచందర్ ,హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దేవత సోనియమ్మ

### పాపిరెడ్డి నగర్ బస్తి మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన దేవత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్సు కి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బస్తీలోని కార్యాలయంలో స్థానిక నేతలు కాంగ్రెస్ కార్యకర్తలు బస్తి వాస్తు వాసుల సమక్షంలో చంద్రారెడ్డి కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు . సోనియాగాంధీ ఆదేశాలకు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు అర్హులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి . రానున్న అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా తయారు కాగలరని చంద్ర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.భగవంతు రెడ్డి, పి.ధర్మారావు, కేవీ రాజు, ఎమ్. అనంత రాములు , వనం ఆంజనేయులు, ఎస్ యాదగిరి, గుజ్జల.శ్రీనివాస్ రెడ్డి, జి. వసంత రెడ్డి, మొగుళ్ల కనుక రెడ్డి , సంపత్ రెడ్డి , పి శంకర్ రెడ్డి , ఐలయ్య.ల్, సత్యనారాయణ , జగన్, దాకూరి తిరుపతిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్ రెడ్డి , అరవింద్, రాములు, లక్ష్మమ్మ, ప్రభావతి, మనమ్మ.ల్, సులోచన, లావణ్య. తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ ఆఫ్ ది నైట్ కలెక్షన్లో 'రా మ్యంగోస్' సుజీ చీర ధరించిన అనన్య పాండే



హైదరాబాద్, మేజర్ న్యూస్ : 'రా మ్యాంగోస్' చిల్డ్రన్ ఆఫ్ ది నైట్ కలెక్షన్లో అనన్య పాండే సుజీ చీరను ధరించింది. ఈ చీరను మల్బరీ పట్టు, నల్ల జరీ కలిపి చేతితో నాజూగుగా నేశారు. పల్లులో బ్యాడ్లా (ల్యూరెక్స్) మెరుపు జతచేసి సహజమైన మడతలతో సంప్రదాయానికి, మెరుగైన రూపానికి చిహ్నంగా తీర్చిదిద్దారు. ఈ సుజీ చీర బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, ముంబై, న్యూ ఢిల్లీలోని 'రా మ్యాంగో స్టోర్ల'లో అందుబాటులో ఉంది. రా మాంగో భారతదేశంలోని రంగులు, సంస్కృతుల నుంచి స్ఫూర్తిని పొందింది. హస్తకళా కమ్యూనిటీతో సంబంధాలతో 2008లో హస్తవస్త్ర పరిశోధనగా ప్రారంభమైంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, వారణాసి వంటి ప్రాంతాల్లోని కరీగర్ల సహకారంతో తయారైన రా మాంగో డిజైన్లు శతాబ్దాల నైపుణ్యాల ఆధారంగా నూతన శైలిని అభివృద్ధి చేస్తున్నాయి. చీరలు, వస్త్రాలు, ఇతర ఉత్పత్తుల ద్వారా నూతన సంస్కృతిని సృష్టించడంలో ముందుంటుంది.

## విద్యార్థులతో కలిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న విద్యకల్పన ఏకాంత్ గౌడ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ బాగ్ అమీర్ లోని లాల్బదూర్ ప్రాథమిక పాఠశాలలో 60 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారం చేసిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు గణేష్ గౌడ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి యస్. పి. జీతేందర్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రటరీ ఉప్పల శృతి గౌడ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుష్పందర్, నాయకులు బొట్టు శ్రీను, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నరు.

## తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ



నాచారం, మేజర్‌న్యూస్ :నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసి తల్లి సోనియా గాంధీ అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద,అశోక్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొసలి శ్రీనివాస్‌రెడ్డి, జోష్ విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాదళ్, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, ఎన్‌ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీ : చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తమ పార్టీని ఫణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన పురస్కరించుకొని మూసాపేటలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీదే అని కొనియాడారు. తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు.

# సమస్యలపై బీజేపీ సమర శంఖం

## సమస్యలు పరిష్కరించాలని బీసీకి వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రజా ప్రభుత్వం పేరుతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు విస్తరించిందని బిజెపి నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ప్రతిపక్షాలను తిట్టడం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం,ప్రశ్నించిన వారిని అరెస్టులు చేయడం, అభివృఎద్ధిని పక్కన పెట్టడం మాయ మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ నైజం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. సోమవారం కూకట్ పల్లిలో మూసాపేట్ జోనల్ పరిధిలోని కూకట్ పల్లి, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ,హైదర్ నగర్ డివిజన్లలోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్ , మరియు మౌలిక సదుపాయాల కల్పనకై మూసాపేట్ జి.హెచ్.ఎం. సి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ గారికి సమస్యలపై బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మరియు ముఖ్య నాయకులతో వినతి పత్రం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తో పాటు పలు నాయకులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి, వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ,హైదర్ నగర్ డివిజన్లలోని దాదావు అన్ని కాలనీలు, బస్తీ లలో రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ చాలా వరకు దెబ్బతిన్నాయని, కొన్ని ప్రదేశాలలో స్ట్రీట్ లైట్స్ లేవని,సరిగా క్లీనింగ్ చేయకపోవడం వలన దోమలు చేరి వాటి వలన ప్రజలు ,చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని స్థానిక నాయకులు తెలియజేయగా ఆయా సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ నీ కలిసి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేసి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని కోరామన్నారు, డిప్యూటీ కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకునీ సమస్యల పరిష్కారానికి కృఎషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, రామరాజు, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి, కేశవ్,నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి,కుమార్ యాదవ్,వెంకటస్వామి రెడ్డి, అరుణ్ కుమార్ ,గోపాల్ రావు, బాలు యాదవ్,రాజిరెడ్డి , కృఎష్ణంరాజు ,ఎత్తరి రమేష్ రాయల్, రామ్ రెడ్డి ,నరేష్ ,సంపత్, లలిత రెడ్డి,దామోదర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మార్త సమితి ఆధ్వర్యంలో... సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

చార్మినార్ మేజర్ న్యూస్: సోనియా గాంధీ 78వ సంవత్సరం సందర్భంగా చారిత్రక చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర స్మార్త సమితి ఆధ్వర్యంలో ఆమె జన్మదిన కార్యక్రమాలు జరిగినాయి ఈ సందర్భంగా ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జి కన్నయ్య లాల్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన సోనియా గాంధీకి ఇచ్చిన మాట తప్పకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృఎషిచేసిన సోనియా గాంధీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అభివృఎద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు అభివృఎద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు తెలంగాణ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృఎషిచేసిన 19 1969వ సంవత్సరమున జరిగిన ఉద్యమంలో ఎంతోమంది ఈవో విద్యార్థుల నాయకులు పశువులు బాసినరని వారి ఫలితంగానే ఈరోజు ఈ రాష్ట్రాన్ని మనము చూడగలుగుతున్నామని తెలంగాణకు జరిగిన అన్యాయం ఎదుర్కొని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో సంబరాలు చేసుకోవడం ఎంతో హర్షనీయమని కన్నయ్య లాల్ అన్నారు సోనియాగాంధీ వుట్టిన సందర్భంగా




సోనియాగాంధీ వుట్టిన వేడుకలలో చార్మినార్ వద్ద పండ్లు అందరికీ పంచినారు ఈ యొక్క కార్యక్రమంలో ఓం ప్రకాష్ శర్మ పి రాజేష్ కుమార్ జి ఆనంద్ బి వెంకటేష్ ముజీబ్ షరీఫ్ జి రాఘువేంద్ర ముజాహిద్ హుస్సేన్ అశోక్ రెడ్డి శ్యామ్ రావు ముదిరాజ్ చందర్ ఆబిద్ అలీ పప్పు శ్యామ్ హామీర్ అలీ హాజీ మూస తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ : నర్సారెడ్డి భూపతిరెడ్డి





దుందిగల్ మేజర్ న్యూస్ : 4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఎ ప్రభుత్వ చైర్ పర్సన్ సోనియా గాంధికి తెలంగాణ ప్రజల తరవున శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు శ్రీవిద్య ప్రశాంత్ గౌడ్, సరిత శివకుమార్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, సీనియర్ నాయకులు శివకుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు రేణుకా అశోక్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్లా లతా గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవి శివాజీ, కొంపల్లి ఫిషర్మన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, మొవ్వ లోకేష్, కొంపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పాదయాత్ర చేసిన కార్మిక లీడర్ మామిళ్ళ ఆనంద్

### ఖైరతాబాద్ పిజిఆర్ సర్కిల్ నుంచి బిహెచ్ఎల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర.

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఖైరతాబాద్ పిజెఆర్ సర్కిల్ దగ్గర బిహెచ్ఎల్ ఇందిరా గాంధీ విగ్రహం వరకు మామిళ్ళ ఆనంద్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క తెలంగాణ రాష్ట్రానికి కూడా ఇచ్చి తెలంగాణ తల్లి అని పిలవబడిన సోనియాగాంధీ మళ్లీ తెలంగాణకు పూర్వవైభవం కాంగ్రెస్ పార్టీతోనే తీరు తుందని అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నాను కాంగ్రెస్ సిద్ధాంతలకు ఎప్పుడు కట్టుబడి ఉండి కాంగ్రెస్ పార్టీ బొలోపేతానికి కృఎషి చేస్తానని అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా నేను చేస్తున్న ఈ పాదయాత్రకు నాకు సహకరించిన మిత్రులకు పార్టీ నాయకులకు అందరికీ కృఎతజ్ఞతలు తెలువుతున్నాను అని అన్నారు...




## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : సోనియా గాంధీ జన్మదినంను వురస్కరించుకుని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీ ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో ్యా- వారు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంవును శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎస్ ఛైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, స్కూల్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, దేవదాస్, ఆశ్రఫ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, వురం విష్ణు వర్ధన్ రెడ్డి, సురభి కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, జయకృఎష్ణ, సుధారాణి, కుమారి, జనరల్ మేనేజర్ వంశీ, ప్రోగ్రాం మేనేజర్ గౌతమ్ కుమార్, విద్యార్థులు వారి తల్లితండ్రులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపార స్థలాలలో ఏర్పాటు చేసిన

## డస్ట్ బిన్‌లో మాత్రమే వేయాలి




కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ లో పట్టణ పారిశుధ్యం మెరుగు పరచడంపై అధికారులు విన్నూత విధానాన్ని అవలంభిస్తున్నారు. సర్కిల్ లోని ప్రధాన కూడళ్ల వద్ద గల టీ సెంటర్ల, పాన్ షాప్,టిఫిన్ సెంటర్ల,జ్యూస్ సెంటర్ల వద్ద వాడి పడేసే చెత్త,వ్యర్థాలను వ్యాపార యాజమానులు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లోనే వేయాలని మైక్ ద్వారా కస్టమర్లకు అవగాహన కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేశారు. షావు యాజమానులు సరిపడా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని, లేని యెడల వెయ్యి రూపాయల నుండి అయిదు వందల రూపాయల జరిమానా విధిస్తామని,కస్టమర్లు వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయనిచో వందరూపాయల నుండి అయిదు వందల వరకు జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం హెడ్ ప్రశాంత్,శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్,జవాన్లు అశోక్,కృఎష్ణ,ఎస్ఎఫ్ఎలు మంజుల ,శిరీష,అశ్విని ప్రసాద్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా అల్లాపూర్ డివిజన్ నుండి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

# డాక్టర్ ఎం ధనుంజయ్ నాయక్‌కు హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ 2024 అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 20 ఏండ్లుగా సమాజ సేవలో, న్యాయ సేవలు ప్రజలను హక్కుల పట్ల, చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం ధనుంజయ్ నాయిక్ ను ఈ ఏడాది హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సీ అవార్డు 20 24 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. మంగళవారం డిసెంబర్ 10 న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బర్కత్పురా లోని రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా ఫార్మసీ కాలేజీలో జరిగే కార్యక్రమంలో, ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ ధనుంజయ నాయక్ తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేస్తున్నారన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు నిరుపేదలకు న్యాయపరంగా చెందాల్సిన హక్కుల కోసం ఉచితంగా సహాయపడుతూ, మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు చెప్పారు.డాక్టర్ ధనుంజయ నాయక్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో జువాలజీ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ,వాణిజ్య పన్ను శాఖలో అసిస్టెంట్ కమిషనర్ గా సేవలందించి, ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా మరియు గిరిజనులకు చట్టాలపై హక్కులపై అవగాహన కలిగిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ లో డాక్టరేట్, రెండో డాక్టరేట్ పట్టా ను నల్సార్ యూనివర్సిటీ న్యాయ విశ్వవిద్యాలయంలో పొందినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయమూర్తి తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మొదటి చైర్మన్ మరియు హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జి చంద్రయ్య తో పాటు మరో ప్రముఖ న్యాయమూర్తి రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ పిఎస్ నారాయణ, ప్రొఫెసర్ కే. ముత్యంరెడ్డి, ప్రొఫెసర్ ఎం. సుమాకంత్, డాక్టర్ ఎం. పీ .కుసుమ తదితరులు పాల్గొని ప్రసంగించనున్నట్లు చెప్పారు. అనంతరం జరిగే కార్యక్రమంలో డాక్టర్ ధనుంజయ నాయక్ కు హ్యూమన్ రైట్స్ ఎక్సలెన్సు అవార్డ్ 20 24 శాలువా, మెమొంటో, పూలమాలతో సన్మానించి అవార్డు ప్రధానం చేయనున్నట్లు స్పష్టం చేశారు.

# కుమ్మరిగూడ శ్రీముత్యాలమ్మదేవి పునః ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు ప్రారంభం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కుమ్మరిగూడ ,సికింద్రాబాద్‌లో శ్రీముత్యాలమ్మ దేవి పంచలోహ విగ్రహ కళాన్యాస పూర్వక పునః ప్రతిష్టా మహోత్సవం సోమవారం ఉదయం నుండి ప్రారంభమయ్యింది.వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండురోజుల పాటు అమ్మవారి పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 10న కూడా పూజలు ఉంటాయి. ఈనెల 11 న అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహిస్తారు

# సీఐఐ తెలంగాణ ప్యాకాన్ 2024, నాలుగో ఎడిషన్ హైదరాబాద్‌లో

హైదరాబాద్,మేజర్ న్యూస్:అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మార్కెట్ సవాళ్లను పరిష్కరించే దిశగా చర్చించడానికి, అన్వేషించ డానికి ప్రముఖ నిపుణులు ,ఆవిష్కర్తల, వాటాదారులను సీఐఐ తెలంగాణ ప్యాకాన్ 2024 ఏకతాటిపైకి తెస్తుంది. ప్యాకేజింగ్‌లో తాజా పురోగతులు, భవిష్యత్తు ధోరణులపై దృష్టి సారించే ఒక కీలక కార్యక్రమం .”రేపటి గ్లోబల్ మార్కెట్ సవాళ్ల కోసం నేటి ఇన్నోవేషన్” అనే థీమ్‌తో, ఈ సమ్మిట్ నెట్ వర్కింగ్, నాలెడ్జ్ షేరింగ్, సృజనాత్మక ప్యాకేజింగ్ టెక్నాలజీలు, వ్యూహాల ను హైలైట్ చేయడానికి ఒక వేదికను అందిస్తుంది. డిసెంబర్ 12 ఇన్నోవేషన్ అండ్ గ్రోత్ పై దృష్టి పెడుతుంది. ప్యాకేజింగ్‌లో సృజనాత్మకత, పెరుగుదల స్థిరత్వం , సౌలభ్యం,మెరుగైన ఉత్పత్తి రక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్ ద్వారా నడుస్తుంది. మెటీరియల్ సైన్స్ లో పురోగతి పర్యావరణ అనుకూల, బయోడిగ్రేడబుల్, రీసైకిల్ చేయగల ప్యాకేజింగ్ పరిష్కారాల అభివృద్ధికి దారితీసింది, సాంప్రదాయ ప్యాకేజింగ్ పర్యావరణ ప్రభావాన్ని పరిష్కరించింది. 13న సుస్థిరత, ప్రామాణికతకు అంకితమవుతుంది. పర్యావరణ అనుకూల పదార్థాలు, రీసైక్లింగ్, వ్యర్థాల తగ్గింపు ద్వారా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంపై ప్యాకేజింగ్ లో సుస్థిరత దృష్టి పెడుతుంది. ప్యాకేజింగ్ లో ప్రామాణికత పారదర్శక బ్రాండింగ్, నిజమైన సందేశానికి ప్రాధాన్యం ఇస్తుంది, నమ్మకాన్ని పెంపొందిస్తుంది, బాధ్యతాయుతమైన వినియోగం కోసం వినియోగదారు విలువలతో సర్దుబాటు చేస్తుంది. ఈ సందర్భంగా సీఐఐ తెలంగాణ చైర్మన్, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి డి ప్రసాద్ ఎంఎస్ఎంఈ, వ్యవసాయం, జెండర్ బ్యాలెన్స్, టూరిజంపై దృష్టి సారించి సీఐఐ తెలంగాణ వ్యూహాత్మక ప్రణాళికను సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా




సమావేశంలో వివరించారు. సీఐఐ తెలంగాణ ప్యాకాన్ 2024 ఛైర్మన్, ఎకోబ్లిస్ ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏవీపీఎస్ చక్రవర్తి తన ప్రసంగంలో సుస్థిరత, ఆర్థికవృద్ధిని ముందుకు నడిపించడంలో ప్యాకేజింగ్ రంగం కీలకపాత్రను ప్రధానంగా ప్రస్తావించారు. సీఐఐ ప్యాకాన్ 2024 పరిశ్రమ నాయకులు సహకరించడానికి, కొత్త సాంకేతికత లను అన్వేషించడానికి, ప్యాకేజింగ్ రంగంలో ఉత్తమ పద్ధతులను చర్చించడానికి ఒక కీలక వేదిక అని ఆయన తెలిపారు. ప్యాకేజింగ్ వృత్తి నిపుణులు, సప్లై చైన్ మేనేజర్లు, సస్టైయినబిలిటీ అడ్వకేట్లు, ఇతర బిజినెస్ లీడర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్యాకేజింగ్ లో తాజా ఉత్తమ పద్ధతులు, అభివృద్ధి చెందుతున్న ఉత్పత్తులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వేషించాలని ఆయన కోరారు. సీఐఐ తెలంగాణ ప్యాకాన్ 2024 స్టీరింగ్ కమిటీ సభ్యులు కూడా విలేఖరుల సమావేశంలో ప్రస్తావించారు.

# ‘సురభి’కి ఆధ్యాత్మిక సేవా పురస్కారం ప్రదానం...



ముషీరాబాద్/ రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ః‘అద్వైత చైతన్య జాగృతి’ (ఏసీజే) ధార్మిక సేవాసంస్థ ‘ఆధ్యాత్మిక సేవా పురస్కారాలు 2024’ -ప్రదానం చేసారు. డాక్టర్. సురభి లక్ష్మీశారద (శ్రీ సురభి అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు) ‘ధార్మిక సేవాపురస్కారాన్ని’ అందుకున్నారు. డా.యడ్లవల్లి మోహన్‌రావు,పి.శ్రీనివాస్‌రెడ్డి, జూలూరి స్వరూపారాణి, డా.కుర్రా దుర్గారావు అతిథులుగా పాల్గొన్నారు. భగవద్గీతా నిలయం ,హబ్సిగూడలో ఈ కార్యక్రమం జరిగింది.తనకు ఈ పురస్కారం రావడం పట్ల ‘సురభి’ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ జనతా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు,పండ్లు కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం, గూడెపు నాగరాజు, గోపిశెట్టి రాఘవేంద్ర, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, తుము వేణు, కృష్ణ రాజ్ పుత్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్యకృష్ణ, యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు జాంగిర్, శంకర్, రాహుల్ సింగ్ ,సుశీల్ యాదవ్, రవి, యశ్వంత్, ఇషు, లక్కీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ టెల్ తన స్పామ్ రిపోర్ట్‌ను విడుదల చేసింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశవు మొట్టమొదటి స్పామ్-ఫైటింగ్ నెట్వర్క్ అయిన భారతీ ఎయిర్టెల్ తన ఏఐ ఆధారిత, స్పామ్-ఫైటింగ్ సొల్యూషన్ ప్రారంభించిన రెండున్నర నెలల్లోనే 8 బిలియన్ స్పామ్ కాల్స్ మరియు 0.8 బిలియన్ స్పామ్ ఎస్ఎంఎస్ లకు అడ్డుకట్ట వేసింది. ఈ అధునాతన అల్గారిథమ్ ఉపయోగించి, ఏఐ ఆధారిత నెట్వర్క్ ప్రతిరోజూ 1 మిలియన్ స్పామర్లను విజయవంతంగా గుర్తించింది. గత 2.5 నెలల్లో, ఈ స్పామ్ కాల్స్ గురించి కంపెనీ దాదావు 252 మిలియన్ల ప్రత్యేక కస్టమర్లను అలర్ట్ చేసింది మరియు వాటికి సమాధానం ఇచ్చే కస్టమర్ల సంఖ్య 12 శాతం తగ్గిందని గమనించింది. ఎయిర్ టెల్ నెట్ వర్క్ లోని మొత్తం కాల్స్ లో ఆరు శాతం స్పామ్ కాల్స్ గా, మొత్తం ఎస్ ఎంఎస్ లలో 2 శాతం స్పామ్ కాల్స్ గా గుర్తించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, స్పామర్లలో 35 శాతం మంది ల్యాండ్ లైన్ టెలిఫోన్లను ఉపయోగిస్తున్నారని గమనించబడింది. ఇంకా, ఢిల్లీలోని కస్టమర్లకు అత్యధికంగా స్పామ్ కాల్స్ వచ్చాయి, తరువాత ఆంధ్రప్రదేశ్ మరియు పశ్చిమ ఉత్తర ప్రదేశ్ లోని కస్టమర్లు ఉన్నారు. స్పామ్ కాల్స్ ఎక్కువగా ఢిల్లీలోనే ప్రారంభం కాగా, ఆ తర్వాత ముంబై, కర్ణాటక ఉన్నాయి. ఎస్ ఎం ఎస్ ల విషయానికొస్తే గుజరాత్ నుంచి అత్యధికంగా మరియు ఆ తర్వాత కోల్ కతా, ఉత్తర్ ప్రదేశ్ ల నుంచి పుట్టి, అత్యధికంగా ముంబై, చెన్నై, గుజరాత్ ల నుంచి కస్టమర్లను ఎక్కువగా టార్గెట్ చేస్తూ వస్తున్నాయి. మొత్తం స్పామ్ కాల్స్ లో 76 శాతం మగ కస్టమర్లను లక్ష్యంగా చేసుకున్నాయి. అదనంగా, వయస్సు జనాభాలో స్పామ్ కాల్ ఫ్రీక్వెన్సీ పరంగా స్పష్టమైన తేడాలు గుర్తించబడ్డాయి. 36-60 సంవత్సరాల మధ్య వయస్సు గల కస్టమర్లు మొత్తం స్పామ్ కాల్స్లో 48 శాతం ఉన్నారు, 26-35 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు రెండవ స్థానంలో ఉన్నారు, వీరికి 26% స్పామ్ కాల్స్ ఉన్నాయి. కేవలం 8 శాతం స్పామ్ కాల్స్ మాత్రమే సీనియర్ సిటిజన్ల హ్యాండ్ సెట్లలోకి వచ్చాయి. స్పామ్ యాక్టివిటీ యొక్క గంటవారీ సమాచారం గురించి కూడా కంపెనీ పరిశోధనలు వెలుగు చూశాయి. స్పామ్ కాల్స్ ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయి మరియు రోజు గడిచేకొద్దీ క్రమంగా పెరుగుతాయి. మధ్యాహ్నం నుంచి 3 గంటల మధ్య స్పామ్ యాక్టివిటీ ఎక్కువగా గమనించవచ్చు, ఈ సమయంలో స్పామ్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయి. అంతేకాక, వారం చివర రోజులు మరియు వారం మధ్యలో స్పామ్ కాల్స్ ఫ్రీక్వెన్సీలో చాలా వ్యత్యాసం ఉంది. ఆదివారాల్లో ఈ కాల్స్ పరిమాణం 40 శాతం తగ్గుతుంది. ముఖ్యంగా రూ.15,000 నుంచి రూ.20,000 ధరల రేంజ్ లో ఉన్న డివైజ్లు మొత్తం స్పామ్ కాల్స్లో సుమారు 22శాతం ఉన్నాయి.

# ప్రతి హామీని అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నాం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటని, తెలంగాణ ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. 60ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దినం, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో వారి నివాసం వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సోనియా గాంధీకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, సీనియర్ నాయకులు, 12వ డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వంపై విపక్షాల అసత్య ప్రచారం తగదు

- ప్రజా తీర్పుకు అనుగుణంగా ప్రజా పాలన ను స్వాగతిస్తారా? • ప్రజా కోర్టులో చరిత్ర హీనులుగా నిలుస్తారా? • పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయ్యి అంగరంగ వైభవంగా సంబరాలు జరువుకుంటుంటే కళ్ళు మంటతో భారత రాష్ట్ర సమితి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చెయ్యడం మానుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అనవసర రాద్ధాంతం తగదని 10 సంవత్సరాలుగా పరిపాలించి తెలంగాణను దోచుకుని తిన్న భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ పరిపాలన కేంద్రం సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేటట్లు తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాలలో భారత రాష్ట్ర సమితి చేయలేనిది ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృా ఎద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారంలోకి వచ్చే సంవత్సరంలోనే ఎన్నో అభివృా ఎద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని ఇక రెండవ సంవత్సరంలో అభివృాఎద్ధిలో వేగం పెంచుతామనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. అధికారం కోల్పోవడంతో భారత రాష్ట్ర సమితి నాయకులకు దిక్కుతో పని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని లా అండ్ ఆర్డర్ దెబ్బ తినేలా రెచ్చగొట్టే విధంగా భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాడు బెడ్ రూమ్ తలువులు బద్దలు కొట్టి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదా? అని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి నాయకుల దొంగ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. మాజీ మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారి ఆటలు సాగనీయమని హెచ్చరించారు. ప్రతిసారి అనవసరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని ఉద్బోధించారు. మూసీ నది వునర్జీవనం పై విమర్శలు మానుకోవాలని లేకపోతే నల్లగొండ జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఏడాది అభివృా ఎద్ధిపై చర్చకు సిద్ధమా అంటే తోకముడిచిన భారత రాష్ట్ర సమితి నాయకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రాలేదని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పాలనలో చేయలేని పనులను సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు .రాష్ట్ర అభివృాఎద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఇంకా రెట్టింపు వేగంతో మరిన్ని అభివృాఎద్ధి పనులు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభమవుతాయని శ్రీనివాసరావు అన్నారు. అసలైన తెలంగాణ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తున్న సమయంలో విమర్శలు చేయడం తగదని ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహం పై రాద్ధాంతం మానుకోవాలి అని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బేషజాలకు పోకుండా ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ను తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు సగౌరవంగా ఆహ్వానించి గౌరవించి ందని ఆ గౌరవం నిలువుకొని విగ్రహావిష్కరణకు హాజరు కావాలని సూచించారు. లేకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. సంవత్సర పాలనపై భారత రాష్ట్ర సమితి నాయకులు చర్చకు సిద్ధమా? అని సవాలు విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృాఎద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృాఎద్ధిలో వేగంగా ముందుకు వెళుతుందని వివరించారు. అధికారం కోల్పోవడంతో ప్రతి చిన్న విషయాన్ని పెద్దగా చేస్తూ అవాకులు చెవాకులు పేలుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బ తినేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు మంత్రి హోదాలో పనిచేసిన ఒక మంత్రి సంవత్సర పాలనపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం హాస్యాస్పదమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరింత హుందాగా వ్యవహరించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజలకు కట్టుబడి బాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వానికి మంచి చెడు సూచనలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం భారత రాష్ట్ర సమితి నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పోలీసు రాజ్యం నడుస్తుంది అంటున్న టిఆర్ఎస్ నాయకులు నాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి బెడ్రూం తలువులు పలగొట్టలేదా అని మండిపడ్డారు. ఇకనైనా మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని ప్రధాన ప్రతిపక్షంగా మరింత హుందాగా బాధ్యతగా సద్విమర్శలు చేయాలని తెలంగాణ అభివృాఎద్ధికి సహకరించాలని వక్కలంక శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

## సోనియా గాంధీ సేవలు తెలంగాణ ప్రజలు మరువలేరని : ఐలయ్య గౌడ్

కొంపల్లి మేజర్ న్యూస్ : సోనియా గాంధీ త్యాగాలను తెలంగాణ ప్రజలు మరువలేరని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ గూడవరమ్మ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ సేవలు భారత ప్రజలు మరువలేరని అన్నారు. తనకండ్ల ముందే అత్త ఇందిరాగాంధీ భర్త రాజీవ్ గాంధీ ఉగ్రవాదుల చేతుల్లో రక్తం చిందించి బలిదానమైన నిబ్బర గుండెతో భారత దేశ ప్రజల పక్షాన నిలబడి, భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. ప్రధానమంత్రి అవకాశం వచ్చిన వదులుకొని పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లను ప్రధానిగా నిర్ణయించి కార్మికులకు అసంఘటిత రంగ కార్మికులకు బీమా చట్టాన్ని గ్రామీణ కార్మికులకు ఉపాధి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ సాధనకు కొట్లాడింది సబ్బండ జాతులు తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని అన్నారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను మహాలక్ష్మి రుణమాఫీ 50వేలపై నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి ఇది ప్రజా ప్రభుత్వం మహిళా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, కాంగ్రెస్ నాయకులు ఏం జనార్ధన్, కాంగ్రెస్ మహిళా నాయకులు మంగా, సులోచన, ఝాన్సీ, సత్యలక్ష్మి, భాగ్య, బండి, యాదగిరి, శేఖర్ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## త్రవ్విన రోడ్డుని మరవత్తు చేయాలని బైండ్ల కుమార్ డిమాండ్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్థానిక పటాన్చెరు అంబేద్కర్ కాలనీలో మంజీరా పైప్ లైన్ లలో మురికి నీరు వస్తుందని చెప్పి మొన్న కొత్తగా వేసిన సిసి రోడ్డును త్రవ్వి మంజీరా లో డ్రైనేజీ కలుస్తుందని అని చెప్పి ఆ సమస్యను పరిష్కరిస్తామని 27 నవంబర్ రోజున త్రవ్వి సీసీ రోడ్డును పగలగొట్టిన తర్వాత నేటి వరకు కనీసం గుంత తీసి సమస్యను చూడడానికి కూడా ఏ అధికారులు రాకపోవడం విడ్డూరంగా ఉంది ఎందుకు సిసి రోడ్లు పగలగొట్టారో కూడా అర్థం కాని పరిస్థితి దయచేసి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సీసీ రోడ్డు ఎందుకు పగలగొట్టారో తెలుసుకొని ఆ సమస్యను పరిష్కరించాలి పరిష్కరించిన వెంటనే సిసి మరమ్మత్తుచేయాలి లేకపోతే వృాఎద్దులు చిన్నపిల్లలు మొత్తంఇబ్బంది పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి వాహనదారులకు కూడా ఇబ్బంది కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులతో కలిసి సెంట్రల్ టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ డిమాండ్ చేశారు



## ఘనంగా భాష్యం విద్యా సంస్థల ప్రోత్సాహక ప్రేరణ కార్యక్రమం

హాజరైన భాష్యం రామక్రిష్ణ,

విద్యార్థులకు విద్యతో పాటు వినయం, వివేకం ముఖ్యమన్న చైర్మన్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభాష్యం విద్యా సంస్థల ప్రోత్సాహక ప్రేరణ కార్యక్రమం సోమవారం వనస్థలిపురంలోని ప్రల్లవి గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామక్రిష్ణ మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే విద్యతో పాటు వినయం, వివేకం ప్రముఖ పాత్ర పోషిస్థాయని తెలిపారు. విద్యార్థులందరు ఉన్నత స్థాయిలో ఫలితాలను పొందాలని, జీవితాలను ఆనంద దాయకం చేసుకోవాలని ఆశీస్తు ఆశీర్వదించారు. యం. డి భాష్యం సాకేతరాం మాట్లాడుతూ విద్యార్థులందరు ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తమ చేతుల మీదుగా బోజనాలు వడ్డించడం విశేషం. భాష్యం శ్రేయోభిలాషి మైఖేల్ విద్యార్థుల జీవితాలు శుభ ప్రదం కావాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.ఓ చైతన్య, జడ్.ఈ.ఓ అంకమ రావు, ప్రిన్సిపాల్ కె. సుజాత, జోన్ 3 కి చెందిన శాఖల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరిద్దాం –

- కళాకారులను ప్రోత్సహిద్దాం • ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు
- మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను ఆదరించి కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్లు తెలిపారు. అందంతో పాటు హుందాతనాన్ని పంచే చేనేత వస్త్రాలు, ఇంటి అందాన్ని రెట్టింపు చేసే సుందరమైన హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు వనస్థలిపురం లోని హుడా ఓపెన్ గ్రౌండ్లో అందుబాటులో ఉన్నాయని వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. కళాకారులు తమ చేతి నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలు, వస్తువులను ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాఉటలో ఉంచామని వారు తెలిపారు. ఎగ్జిబిషన్లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, అక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలతో పాటు ఇతర ఇంటికి అందాన్ని ఇచ్చే మరెన్నో రకాల వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని అక్బర్ అలీ, గంగాధర్లు తెలిపారు.

## బఫర్ జోన్లోని అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూముల్లో, చెరువుల్లో, నాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు అని ఓ పక్క అధికారులు హెచ్చరిస్తున్న, వినిపించుకోని కబ్జాదారులు మాత్రం బరితెగించి బాటంగానే అక్రమ నిర్మాణాలకు తెరలేపుతున్నారు. సుభాష్ నగర డివిజన్, గణేష్ నగర్ కాలనీ ఫాక్ సాగర్ నాలా బఫర్ అక్రమ నిర్మాణం, అక్రమా అనుమతులు తప్పుడు ఎల్ఆర్ఎస్ తో అక్రమ నిర్మాణంపై ఆగస్టు 16– 2024 జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు సీజే చేశారు. జిల్లా కోర్టు ఓఎస్ ఆర్డర్ అంటూ సీల్ తొలగించి నిర్మాణ పనులు ఎలా సాధ్యమని, తక్షణమే బిల్డర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి, కేసు స్టే వేకెట్ అయ్యే విధంగా కౌంటర్ ఫైల్ చేసి, నిర్మల పనులు జరగకుండా చూడాలని సోమవారం స్థానికులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తు కుతుబుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది.

## శ్రీ మల్లికార్జున భక్త సమాజానికి లగ్గోని శ్రీధర్‌గౌడ్ వితరణ

### ముద్దగౌని సతీష్‌కుమార్ ఆధ్యాత్మిక సేవలు హర్షణీయం

### బిఆర్‌ఎస్ వనస్థలిపురం వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మర్రిచెట్ల దగ్గర ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా శివ స్వాములకు, భక్తులకు అనేక రకముల సేవలు అందిస్తున్న సందర్భంగా గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ చైర్మన్ లగ్గోని శ్రీధర్ గౌడ్ 10, 116 విరాళం అందించారు. ఈ సందర్భంగా గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ చైర్మన్ లగ్గోని తశ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో శివ స్వాములకు, భక్తులకు నిత్య అన్నదానం, శివ పూజలు ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, రమేష్ నాయుడు, కిరణ్‌కుమార్, సంతోష్‌కురుమ, జానకిరామ్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామరంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం 125 డివిజన్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల వేడుకలు కంటెస్టడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృాఎద్ధి పథకాలను గురించి కూన శ్రీనివాస్ గౌడ్ వివరించారు. అనంతరం సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అభివృాఎద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ చేయలేని అభివృా ఎద్ధి కాంగ్రెస్ చేస్తుందని కూన శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి, డాన్ శీను రవి నారాయణ రెడ్డి నగర్ వైస్ ప్రెసిడెంట్, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రవి నారాయణ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి పున్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, రషీద్ బేగ్, ఐలయ్య గౌడ్, యాం సాగర్, తోఫిక్, జహంగీర్, పూలమ్మ, పద్మ, లాల్ మహమ్మద్, కృాఎష్ణ యాదవ్, శ్యామల, గుమస్తా మధుసూదన్, చాంద్ భాషా, బండి శ్రీనివాస్ గౌడ్, గంగారాం, కాజా భాయ్ , షాకీర్, మల్లం శ్రీను, శివ నాయక్, సతీష్, మల్లారెడ్డి, ఈగ ఆంజనేయులు, అరుణ్ కుమార్, లింగం యాదవ్, వెంకటేష్ యాదవ్, భూషణం గౌడ్, రాధిక, కల్పనా రెడ్డి, సంతోష్, రాజి రెడ్డి, చక్రి, రాజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ సల్మాన్, చోటు, పులి సందీప్, నరేష్ గౌడ్, సంతోష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌కు సన్మానం

### -15న ఢిల్లీలో అవార్డు అందుకోనున్న శ్రీనివాస్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసారం శ్రీనివాస్ ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉత్తమ సర్పంచ్‌గా శ్రీనివాస్ ఎన్నికకావడంతో సాహిత్య అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు రాధాకృష్ణ శ్రీనివాస్‌ను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి గ్రామస్థుల సహకారం అందించారని, గ్రామస్థుల సహకారంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికకావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తను చేసిన అభివృద్ధిని చూసి సాహిత్య అకాడమీ అభినందించిందన్నారు. ఈనెల 15వ తేదిన ఢిల్లీలో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకుంటున్నట్లు తెలిపారు.

## రామ్ లీలా మైదాన్ లో కొత్త డ్రైనేజీ లైన్ వేయాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సూరారం రామ్ లీలా మైదాన్ లో కొత్త డ్రైనేజీ లైన్ వేయా లని సుభాష్ నగర్ డివిజన్ వాసులు సోమవారం కోరారు. సుభాష్ నగర్ డివిజన్ సూరారం రామ్ లీలా మైదాన్ వద్ద గత ఐదు సంవత్సరాలుగా ప్రతినిత్యం రెం డవ ఓం జెండా నుంచి మొదటి ఓం జెండా వరకే డ్రైనేజీ లైన్ చిన్నది కావడం పెరిగిన జనాభా, ఇండ్ల నుండి వచ్చే డ్రైనేజీ మొత్తం రామ్ లీలా మైదాన్ వద్దకు చేరి మానువ ల్స్ పగిలిపోయి డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పొంగిపొర్లి వాహనదారులకు, పాదాచా ర్లకి ఇబ్బందులు గురవుతున్నారని స్థానికులు అన్నారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తక్షణమే 46 లక్షలు మంజూరు చేయించి, కొత్త పైపులైన్ వేయించాలని వాటర్ వర్క్స్ బాలనగర్ జోన్ జనరల్ మేనేజర్ ను స్థానికులు కోరారు.

## అంగన్‌వాడి కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ద్వారనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది – భవాని శంకర్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ ప్రజల ఆకాంక్షణను నెరవేర్చాలన్న తలంపుతో పెద్ద మనస్సుతో ఆ నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయం మెరకే ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్ వెల్లడించారు. సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా డివిజన్ పరిధిలోని ఆరోగ్యనగర్‌లో గల అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులు, టీచర్లతో కలిసి భవాని శంకర్ సోమవారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన పిల్లలతో కేక్ కట్ చేయించి అక్కడ ఉన్న వారికి కేక్‌తో పాటు చాక్లెట్స్, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు గ్యార నాగరాజు, అరుణ్ గౌడ్, సాబన్న, బాబా, దేవేందర్, కిరణ్ బాబు, శివ, దిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగ స్వాములు కావాలి

### – ప్రిన్సిపాల్ డా. పి సురేష్ బాబు




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వ యాంటి నార్కోడిక్స్ బ్యూరో ఆదేశాల ప్రకారం శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కొరకు యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తగా ఉండాలని, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి.నరసింహ, ఐ క్యు ఏ సీ కోఆర్డినేటర్ డి. మధు, యు జి సి కోఆర్డినేటర్ డా. ఇందిరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఈ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ డా. ఏ. యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా. అనిత, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్ మరియు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వచ్చే సోమవారంలోగా పరిష్కరించాలి–జిల్లా అదనపు కలెక్టర్లు–ముకుందరెడ్డి–కదిరివన్ పి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వచ్చే సోమవారంలోగా పరిష్కారం చేయాలని,జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించే ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరివన్ పి.లు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 490 మంది దరఖాస్తు చేసుకున్నారని,అట్టి దరఖాస్తులను వచ్చే సోమవారంలోగా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్జీదారులనుంచి ఆర్జీలను అదనపు కలెక్టర్లు ముకుందరెడ్డి,కదిరివన్ పి.లు నేరుగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 490 దరఖాస్తులురాగా, వాటిలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 419,పెన్షన్లు ఇతర శాఖలకు సంబంధించిన ఆర్జీలు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె. రామకృష్ణ, సాయిరాం,జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. కోటాజీ,ఇలియాజ్ అహ్మద్, శ్రీరామ్, ఆర్.రోహిణి, అపర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయించండి..



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు 16 క్లాసుల నిర్మాణానికి అర్ధ ఎకరం స్థలం కేటాయించక్కని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో సోమవారం అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాచుపల్లి, ప్రభుత్వ పాఠశాలలో చెన్నైకి చెందిన వర్చస్ సాఫ్ట్వేర్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో 16 క్లాస్ రూమ్లు నిర్మాణ, మౌలిక వసతుల కల్పన చేయడానికి సమ్మతి తెలియచేస్తూ 14 నవంబర్ 2014 లెటర్ ఇచ్చిన, ప్రభుత్వ స్కూల్లో స్థలం కొరత ఉన్నందున నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ సమస్యను మా దృాఎష్టికి రాగానే లేదా మధ్యతరగతి పిల్లలు చదువుకోవడానికి క్లాస్ రూముల నిర్మాణం కోసం సర్వే నెంబరు 02 నందు 2000 గజాల స్థలం తక్షణమే కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా బాచుపల్లి ఎమ్మార్వోకి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో ఆకుల సతీష్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, సూరారం చెందిన రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్ వెంకటాపురం డివిజన్‌లో ఘనంగా సోనియా గాంధీ 78వ, జన్మదిన వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 135 డివిజన్ వెంకటాపురం లో ఇంద్రనగర్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పద్మా రజక, పిబి రాజ్ కుమార్ , ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆదినాయకురాలు సోనియా గాంధీ 78వ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 135 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ టిఎన్ సంజీవ్ కుమార్ , రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ కుమార్, సురేష్ కుమార్ , రాజ్ కుమార్ సలావుద్దీన్ ,గౌస్, షబ్బీర్ , ఉదయ్ కుమార్, ఆకాష్ , రాహుల్ ,సిద్దు ,మోహన్, బిక్షపతి , స్కూల్ టీచర్ సమీనా , తరన్ను, ఆయాలు సూరమ్మ, లక్ష్మి, బడి పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దశకు చేరిన జూ పార్క్ టు-ఆరాంఘర్ ఫ్లై ఓవర్ భారీ బ్రిడ్జి నిర్మాణ పనులు

## నూతన సంవత్సరంలోగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి




సిటీబ్యూరో,డేజర్‌న్యూస్ః గత చాలా ఏళ్లుగా పురానాపూల్ జాతీయ రహదారినుంచి ఆరాంఘర్‌వరకు వెళ్ళెందుకు వాహనాదారులు రాకపోకలు కొనసాగించడంలో నానా అవస్థలకు గురిఅయ్యేవారు. ఈ ప్రధాన జాతీయ రహదారిలో తరచుగా ట్రాపిక్ సమస్యలు పట్టిపీడిచేవి. పేరుకు జాతీయ రహదారి అయినా,నిత్యం ఈ మార్గంలో ట్రాపిక్ సమస్యలుమాత్రం తప్పేదికాదు. ఇరుకుగానున్న ఈ జాతీయ రహదారిని మరింత వెడల్పుగా మార్చడమేగాక, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణమే తగిన శరణ్యమని భావించింది. అందులో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ భారీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు కాస్త నత్తనడకగా కొనసాగినప్పటికి,మొత్తానికి నూతన సంవత్సరంలోగా ఈ బ్రిడ్జిని లాంఛనంగా ప్రారంభించేందుకు నిర్మాణ పనులన్ని ముగింపు దశకు చేరింది. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకల్సి రూ.638కోట్ల వ్యయంతో 4.1 కి. మీటర్ల పొడవు,ఆరు లైన్ల వెడల్పుతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు చేరింది. ప్రస్తుతం శివరాంపల్లిలోగల పోలీస్ అకాడమీ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిమీదికి ఏక్కే లోయర్ బ్రిడ్జి నిర్మాణ పనులు, హసన్‌నగర్ చౌరస్తావద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జినుంచి దిగే ప్రాంగణం నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులు మినహా,అన్ని పనులు ముగింపు దశకు చేరింది. జి.హెచ్.ఎం.సి. అధికారులు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి శరవేగంగా పావులు కదుపుతున్నారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ప్రారంభం అయితే, ఇక పురానాపూల్ జాతీయ రహదారినుంచి ఆరాంఘర్ చౌరస్తాకు కేవలం 10 నిమిషాల్లో చేరుకో వడమేగాక, శంషాబాద్ ఏయిర్ పోర్టుకుకూడ అక్కడినుంచి మరో 10 నిమిషాల్లో వాహనాల్లో చేరేందుకు ఎంతో వీలు కలుగుతుంది.



జూ పార్కు-ఆరాంఘర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తితో ట్రాఫిక్ సమస్యలు స్వస్తి-సంఘ సేవకుడు పవన్‌కుమార్

గత చాలా ఏళ్లుగా జూ పార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు వెళ్ళె జాతీయ ప్రధాన ర హదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తేదని,దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు వాహనాదారులను ఎంతో ఇబ్బందికి గురిచేసేవని స్థానిక సంఘ సేవకుడు పవన్‌కుమార్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో భారీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు శ్రీకారంచుట్టి, న్రిర్మాణ పనులు పూర్తి కావడానికి కాస్త ఆలస్యం అయినప్పటికి,ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చివరి దశకు చేరడం ఎంతో ప్రశంసనీయమని, ఈ బ్రిడ్జి నిర్మాణంకోసం రాత్రిం,బవళ్లు ఎంతో శ్రమించిన ఇంజినీర్ల,కార్మికుల సేవలు ఎంతో వెలకట్టలేనివన్నారు. నూతన సంవత్సరంలో ఈ ( బిడ్జికి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించేందుకు శరవేగంగా పనులు చేపడుతున్నందుకు ప్రత్యేకంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత రాజ్యాంగంలో ఎస్సీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికననే పొందుపరచడం జరిగిందని అదే మాదిరిగా ఎస్సీ రిజర్వేషన్లను కూడా జనాభా ప్రాతిపదికనే వర్గీకరణ చేసి ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. పార్సీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం టీవీ నరసింహ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేడ్కర్ ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం చూకూరాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరిచారు. జనాభా శాతాన్ని మించి రిజర్వేషన్లను పొందడం వల్ల ఒక్క మాల సామాజిక వర్గమే అన్ని రంగాల్లో లబ్దిపొందిందని అన్నారు. జనాభాకు తగినట్టుగా రిజర్వేషన్లు లభించని మాదిగ మరియు ఉపకులాలకు త్రీవ అన్యాయం జరిగిందని అన్నారు. అందువల్ల బీసీ రిజర్వేఘన్లలో వర్గీకరణ ఉన్నట్లుగానే ఎస్సీ రిజర్వేషన్లలో కూడా వర్గీకరణ చేయాలిన మందకృష్ణమాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను పరిష్కారం చేసుకొని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర



కో ఆర్డినేటర్ ఈ. వెంకట్ స్వామి మాదిగ, ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరవు శ్రీనివాస్, బుంజూరు విజయ్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు వి.ఎస్? రాజు మాదిగ, వేల్పుల విష్ణు మాదిగ, మునిరాతి అరుణ్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, ఇటిక శ్రీకిషన్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ జనపాల మహేష్ మాదిగ, రాజీవ్ ప్రదీప్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా నాయకులు గజాల రాజశేఖర్ మాదిగ, మునిరతి రామ కృష్ణ మాదిగ, రేడిపక్క రవి మాదిగ,గాంధీ మాదిగ, మాచర్ల ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నవర దాస్ మాదిగ, హైదరాబాద్ జిల్లా నాయకురాలు సురరం సుజాత మాదిగ, వానం నర్సింగ్ మాదిగ పాల్గొన్నారు.

# నిషేధిత ఈ-సిగరేట్లను అమ్ముతున్న నిందితుడిని పట్టుకున్న సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ఃనిషేధిత ఈ-సిగరేట్లను అమ్ముతున్న ఓ నిందితుడిని సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్,సౌత్ జోన్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు 4లక్షల విలువగల సిగరేట్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కిషన్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఆర్‌బాజ్ (28) గతంలో అల్లం వ్యాపారం చేసేవాడు. అ వ్యాపారంలో తీవ్ర నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులు పట్టిపీడించాయి. ఆర్థిక సమస్యలను బయటపడేందుకుగాను నిందితుడు నిషేధిత ఈ -సిగరేట్లను అమ్మి అధిక డబ్బులను సంపాదించుకోవచ్చని తగిన పథకాన్ని రచించాడు. అందులో భాగంగా ముంబాయికి చెందిన మనోజ్ అనే వ్యక్తితో నిషేధిత ఈ -సిగరేట్ల వ్యాపార లావాదేవీలు కొనసాగించేందుకు తగిన ఒప్పందం చేసుకుని, అతనినుంచి నిషేధిత సిగరేట్లను నగరానికి తీసుకువచ్చి, తనకు తెలిసిన వినియోగదారులకు అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, వలపన్ని తమ పోలీసులు నిందితుని పట్టుకుని,అతనివద్దనున్న నిషేధిత ఈ-సిగరేట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదనపు డి.సి.పి. పేర్కొన్నారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు జి. ఆంజనేయులు,కె. నర్సింహులు, ఎన్. నవీన్,సిబ్బంది, సౌత్ జోన్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ దంత కళాశాల ప్రాంగణంలో ఘనంగా తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అధినేత్రి తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆఫ్జల్‌గంజ్‌లోని ప్రభుత్వ దంత కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సర్వ్‌జీవ్ ఎస్. యాదవ్,డా. జగదీశ్వర్‌రావు, ఫ్రొ.సుఖబోగిలు పాల్గొని దంత శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు,డాక్టర్లు ప్రత్యేకంగా దంత రోగులను పరిశీలించి,వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ శిబిరంలో 800 మందివరకు వైద్య విద్యార్థులు, రోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అవసరమైన వారికి ప్రత్యేకంగా మందులను, ఒంటి అద్దాలనుకూడ పంపిణీ చేశారు. అదేవిధంగా నాంపల్లిలోని గాంధీ భవన్‌లోకూడ టి.పి.సి.సి.డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. ఏ. సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో దంత శిబిరాన్ని నిర్వహించి,1400 మంది రోగులకు మందులు పంపిణీ చేశారు.

ఆల్వాల్ సర్కిల్, వెంకటాపురం డివిజన్, శుభాష నగర్ లో వేసిన రోడ్లను కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ జి. హెచ్. ఎం. సి. అధికారులతో కలసి పరిశీలించారు. వారి వెంట డి. ఈ., ప్రశాంతి, ఏ. ఈ., అరుణ్. బి. ఆర్. ఎస్. నాయకులు ప్రభాకర్, మోసిన్, ఆనంద్ రావు, విజయ్ శేఖర్, రాజు, జంధార్, తాజాన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఆల్వాల్ లో ఘనంగా నిర్వహించిన అల్వాల్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పాల్గొన్నారు ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి కృష్ణ గౌడ్ మహిళా నాయకులు పాల్గొన్నారు.



ఆల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవాస్తాన బ్రహ్మోత్సవాల్లో సోమవారం భాగంగా పల్లకి సేవ నిర్వహించారు. అతి పురాతన దేవాలయమైన ఈ దేవాలయంలో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలా వేడుకల్ని నిర్వహిస్తున్నామని, ఆలయ ఈ. ఓ. వీరేశం తెలిపారు. నేడు మంగళవారం స్వామి వారి తీరు కళ్యాణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకగా నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వెంకట్ రెడ్డి, సామాజిక సేవకులు శివ రామ కృష్ణ, వెంకట్ రామి రెడ్డి, రాము, మాణిక్య రెడ్డి, అర్చకులు, రఘు పంతులు, రమణ పంతులు, రాజు, భక్తులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్‌ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చుని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వెటర్నరీ సైన్స్ అభివృద్ధికి పీపీఏటీతో చేతులు కలిపిన కార్నివెల్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో పెంపుడు జంతువుల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రముఖ పెట్ ఫుడ్ బ్రాండ్ అయిన కార్నివెల్, పెట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సహకారంతో ప్రత్యేక వెటర్నరీ సినర్జీ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుక్కల హీమోప్రొటోజో వాన్ వ్యాధులు, వినూత్న పెంపుడు జంతు వుల పోషణ అంశాలపై తెలంగాణకు చెందిన100 మంది వెటర్నరీ నిపుణులను ఒకచోట చేర్చి చర్చలు జరిపారు.దేశంలో పెంపుడు జంతువుల ఆరోగ్యం, సంక్షేమానికి వెటర్నరీ ప్రాక్టీషనర్లు వెన్నెముకగా ఉంటారు. తరచుగా వీరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పెంపుడు జంతువుల పెంపకందారులకు సంరక్షకులుగా, సలహాదారులుగా పని చేస్తారు. పెంపుడు జంతువుల సంరక్షణ పరిశ్రమ విపరీతంగా అభివృఎద్ధి చెందుతున్న దేశంలో, పెంపుడు జంతువులకు అత్యుత్తమ సంరక్షణ, పోషకాహారం అందేలా చేయడంలో పశువైద్య సమూహం కీలక పాత్ర పోషి స్తోంది. ఇలాంటి కార్యక్రమాలు జ్ఞాన-భాగస్వామ్యాన్ని పెంపొందించడమే కాకుండా వెటర్నరీ సైన్స్, పెంపుడు జంతువుల ఆహార ఆవిష్కరణల మధ్య వారధిని కూడా బలోపేతం చేస్తాయి. కెనైన్ హీమోప్రొటోజోవాన్ వ్యాధులు - వాటి చికిత్స అనే అంశంతో జరిగిన ఈ కార్యక్రమంలో నిపుణుల నేతృావత్వంలో వివిధ చర్చాగోష్ఠులు జరిగాయి. కార్నివెల్ తాజా ప్రీమియం లాంబ్ పెట్ ఫుడ్ శ్రేణిని కూడా ఈ సందర్భం గా ఆవిష్కరించారు. పశువైద్యులకు అత్యాధునిక పరిజ్ఞానం, పోషకాహార పరిష్కారాలను అందించడంలో కంపెనీ నిబద్ధతను ఈ కార్యక్రమం మరింతగా చాటిచెప్పి ంది. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత పశువైద్య నిపుణు డు, డాక్టర్. కె వినోద్ కుమార్ వివరణాత్మక ప్రెజెంటేషన్తో కూడిన నాలెడ్జ్ సెషన్లు జరిగాయియి. కుక్కల హీమోప్రొటోజోవా వ్యాధుల నిర్వ హణపై ఆచరణాత్మక చికిత్సలు, వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీస్ను ఆయన వివరించారు. కార్నివెల్ సంస్థకు చెందిన పశువైద్యురాలైన డాక్టర్ రాణి, కంపెనీ యొక్క వినూత్న పెంపుడు జంతువుల ఆహార శ్రేణి వెనుక ఉన్న విజ్ఞాన శాస్త్ర అంశాల గురించి వివరించారు. తాజా మాంసం, అంటార్కిటిక్ క్రిల్, పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు రూపొందించిన సూపర్ఫుడ్ చేరికల యొక్క పోషక ప్రయోజనాలను చాటిచెప్పారు.కార్నివెల్ బిజినెస్ హెడ్ జెఎస్ రామ కృాఎష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశంలోని పశువైద్యులు చిన్న నగరాల్లో అధునాతన రోగనిర్ధారణ సాధనాలకు పరిమిత ప్రాప్యతనే పొందగలుగుతున్నారు. వాళ్లు విభిన్న పెంపుడు జంతువుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో నైపుణ్యం కోసం పెరుగుతున్న డిమాండ్తో సహా ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచ డమే కాకుండా, వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న పెంపుడు జంతువుల సంరక్షణ ఆవరణ వ్యవస్థలో అవసరమైన సమస్యల పరిష్కారానికి భాగస్వామ్య వేదికలను కూడా సృాఎష్టిస్తాయి. ఈ కార్యక్రమం పశువైద్య నిపుణులను శక్తివంతం చేయడానికి, పెంపుడు జంతువుల పోషణలో వినూత్నతలను ఆవిష్కరించడానికి కార్నివెల్ ఆశ యాన్ని నొక్కి చెబుతుంది. వెట్ కమ్యూనిటీకి మద్దతు ఇవ్వడానికి, ఉన్నతీకరించడానికి వీలుగా దేశవ్యాప్తంగా ఈ తరహాలో మరిన్ని నాలెడ్జ్ షేరింగ్ సెషన్లను నిర్వహించడానికి మేం కట్టుబడి ఉన్నాం అని అన్నారు. పీపీఏటీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మురళీధర్తో సహ కీలకమైన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం, వెటర్నరీ సైన్స్ను అభివృాఎద్ధి చేయడం, పశువైద్య కమ్యూనిటీతో బలమైన సంబంధాలను నిర్మించడంలో కార్నివెల్ అంకితభావాన్ని నొక్కి చెప్పింది.

# నకిలీ విదేశీ జాబ్‌ల వీసాల నిందితులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్-నారాయణగూడ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు ఏకంగా నకిలీ వీసాలను సృష్టించి, అమాయకులను నిండా మోసగించిన ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్,నారాయణగూడ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి రెండు ల్యాబ్‌టాప్‌లు,ఐదు సెల్‌ఫోన్లు, అగ్రిమెంట్ పేపర్లు, వీసా ఆప్రోవల్డ్ పేపర్లు,లేబర్ లైసెన్స్,రబ్బర్ స్టాంప్స్,ఓ కియా సెల్లో కార్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. సుధీంద్ర తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్‌జోన్ ఇన్‌స్పెక్టర్ కె. సైదులు, ఎస్.ఐ. శ్రీనివాసులు దాసు, రఘువేందర్‌రెడ్డి,నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ యు. చంద్రశేఖర్,ఎస్.ఐ. షేఖ్ షఫీ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాలకు నూతనంగా కల్పించిన మెరుగైన మౌలిక సదుపాయాలు ప్రారంభం

## ఇవి వలస కార్మికుల పేద పిల్లలకు ప్రయోజనం చేకూర్చనుంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడే సమర్థవంతమైన పాఠశాల మౌలిక సదుపాయాలను నిర్మించడం చాలా ముఖ్యమని సర్జికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ మెల్చియస్ మంగళం ఆంథోనీ అన్నారు. ఆయన తన సహోద్యోగులు -రేణుక, స్వాతి, రామలక్ష్మి, కిరణ్, శ్యామ్‌తో కలిసి, శైలా తాళ్లూరి, ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) వ్యవస్థాపకురాలు కృష్ణారెడ్డి, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు అత్తాపూర్‌తో కలిసి ప్రారంభించారు. అత్తాపూర్‌లో హరిజనవాడలో గల ఈ పాఠశాల నూతన వసతులను సోమవారం ప్రారంభించారు. పాఠశాల భవనం చాలా అధ్వాన్నంగా ఉండేది. సౌకర్యాలు ఉండేవి కావు. పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 70 మంది పిల్లలు ఆంగ్ల మాధ్యమంలో చదువుతున్నారు. విద్యార్థులు ఎక్కువగా వలస కార్మికుల పిల్లలు. సర్జికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అనే ఆరోగ్య సంరక్షణ సంస్థ సౌకర్యాలను మెరుగుపరచడంలో సహాయపడటానికి ప్యూర్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ముందుకు వచ్చింది. ఇది తన చొరవ కింద పాఠశాలను దత్తత తీసుకుంది మరియు దాని సౌకర్యాలను మెరుగుపరిచింది. ఇది మరుగుదొడ్లను నిర్మించింది, విద్యుత్ పరికరాలను అమర్చింది, ఫ్లోరింగ్‌ను ఏర్పాటు చేసింది, తలుపులు అమర్చింది, కొత్త నీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసింది. మొత్తం భవనానికి రంగులు వేసి, పాఠశాలను తీర్చిదిద్దింది. ఈ పనులన్నీ ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో జరిగాయి, దీనికి పూర్తిగా సర్జికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ నిధులు సమకూర్చింది.ప్రభుత్వ పాఠశాల భవనాల్లోని దుర్భర పరిస్థితులు విద్య నాణ్యత, అభ్యాస వాతావరణం, ఉపాధ్యాయుల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. అవి విద్యార్థుల భద్రత, శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తాయి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్యూర్ కృషి చేస్తోందని శైలా తాళ్లూరి తెలిపారు. మాకు మరో రెండు తరగతి గదులు, సిబ్బందికి టాయిలెట్ సౌకర్యం, లైబ్రరీ అవసరం అని స్కూల్ హెడ్ మాస్టర్ కృష్ణా రెడ్డి అన్నారు. మెల్చియస్ మంగళం ఆంథోని, శైలా తాళ్లూరి పాఠశాలకు మరింత సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.

# పలు సమస్యలపై వినతి పత్రం..

మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 9)ః పలు సమస్యలపై మణికొండ మున్సిపల్‌లోని వార్డు కౌన్సిలర్ వందనా నగేష్ ఆధ్వర్యంలో వార్డులో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటి ముంపుకు గురి అవుతున్న హుడాకాలనీ ఎమ్ఐజి నివాస గృహ సముదాయంలో శ్రీజ పుడ్ వద్ద, వైఎస్ఆర్ చర్చి ఎదురుగా రైన్ వాటర్ మరియు డ్రైయిన్ వాటర్ చాంబర్స్ నిర్మించాలని అన్నారు. సర్దార్‌పటేల్ పార్కు ముందు ఒకటి స్పీడ్ బే కర్స్ ఏర్పాటుచేయాలని, మరియు ఓపెన్‌జిమ్ మాట్ మార్చాలనిపలు సమస్యలపై వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో తనాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షులు వాహిద్ ఖాన్, కోశాధికారి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణ కార్యదర్శి పి.ఎస్.ఎస్. మూర్తి, సినియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్‌బాబు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కోశాధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై పోలీసుల దాడి అమానుషం

## ★ బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కోఠి డిఎంహెచ్ఎస్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషమని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతూ, మరో వైపు గ్రామాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఆశా తల్లులపై పోలీసులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు.